


# విజయభాను




హైదరాబాద్, ఆదివారం 12-11-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 37 సంచిక : 59 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆంధ్రప్రదేశ్‌ను
# పర్యాటక గమ్యస్థానంగా మారుస్తా

### కొచ్చి పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు



కొచ్చిన్‌లో లల్లూ గ్రూప్ నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అధికార బృందం చిత్రంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, తదితరులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేరళ రాష్ట్రం కొచ్చి పర్యటనలో భాగంగా కొచ్చిలో 10వేల సీటింగ్ సామర్ధ్యంతో లల్లూ గ్రూప్ ఏర్పాటు చేసిన కన్వెన్షన్ సెంటర్, మాల్‌ను సీఎం సందర్శించారు. 250 గదులు, 2.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ నిర్మాణాన్ని చంద్రబాబు ఆసక్తిగా పరిశీలించారు. విశాఖలో కన్వెన్షన్ సెంటర్, మాల్ నిర్మాణం త్వరగా చేపట్టాలని లల్లూ గ్రూప్‌ను సీఎం కోరారు. విశాఖలో కన్వెన్షన్ సెంటర్, మాల్ ఇంతకంటే గొప్పగా ఉండాలని సూచించారు. కొచ్చిలోని కన్వెన్షన్ సెంటర్‌కు బ్యాక్ వాటర్ ఫ్రంట్ ఉండగా... విశాఖలో కన్వెన్షన్ సెంటర్‌కు సముద్రతీరం అదనపు ఆకర్షణ కానున్నదని, ఇందుకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

## అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేః నిర్మలా సీతారామన్



అహ్మదాబాద్: అరుణాచల్ ప్రదేశ్ భారత్ భూభాగంలో అంతర్భాగమని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ విషయంలో ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో ఆమె పర్యటించడంపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రచార కార్యక్రమంలో సీతారామన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైనా అంశాన్ని ప్రస్తావించడంతో ఆమె మాట్లాడారు. అరుణాచల్ ప్రదేశ్ అనేదే తరువాయి 2లో

## దేశ వ్యాప్తంగా
# 48 కేంద్రాలలో గీతం ప్రవేశ పరీక్ష

- ఏప్రియల్ 11 నుంచి 26 వరకు ప్రవేశ పరీక్షలు
- టాప్ 10 ర్యాంకర్లకు ఉచిత విద్య
- గీతం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు



విశాఖపట్నంః కంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ నుంచి 'ఎ' కేటగిరి విశ్వవిద్యాలయంగా గుర్తింపుతో పాటు భారతదేశ అత్యున్నత విద్యా ప్రమాణాల సంస్థ 'నాక్' ఎ+ గ్రేడు పొందిన గీతం విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్, ఎమ్.ఆర్క్ )కోర్సులలో ప్రవేశానికి గాను నవంబరులో ప్రవేశ ప్రకటన జారీ చేయనుందని వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు వెల్లడించారు. శనివారం గీతం విశ్వ విద్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన అఖిల భారత స్థాయి గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్)-2018 వివరాలను తెలియజేశారు.

గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్‌లతో పాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ ఎమ్.టెక్), 17ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు,రెండేళ్ల ఎమ్.ఆర్క్ కోర్సులకు గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు గ్యాట్-2018 రాయవలసి ఉంటుందన్నారు. గ్యాట్-2018 ప్రవేశ పరీక్షకు సంభందించిన దరఖాస్తులు దేశ తరువాయి 2లో

# స్వప్రయోజనాలకోసమే బాబు వెంపర్లాట



- ఇలాంటి పరిస్థితి ఎక్కడా చూడలేదు
- వైకాపా సీనియర్ నేత బొత్స సత్యనాయణ

హైదరాబాద్ : రాష్ట్ర ప్రయోజనాల కన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వప్రయోజనాల కోసం వెంపర్లాడు తున్నారని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఆయన తరువాయి 2లో



## కేసీఆర్‌తో టీడీపీ నేతల మిలాఖత్

హైదరాబాద్: టీడీపీ నేతలపై రేవంత్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. టీటీడీపీ నేత ఎల్ రమణను రేవంత్ కూలీ మనిషితో పోల్చారు. రమణ ఉపాధి హామీ కూలీల మాదిరిగా.. టీఆర్ఎస్ నేతల దగ్గర డబ్బు తీసుకొని సైలెంట్ అయ్యారని ఆరోపించారు. కూలీలపై కాదు...కేసీఆర్‌పైనే తన యుద్ధమని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గతంలో పలువురు ఏపీ మంత్రుల తీరును రేవంత్ తీవ్రంగా తప్పుపట్టారు. అసలు తెలంగాణలో ఏపీ మంత్రులకు పనేంటి? అని నిలదీశారు. ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడికి తరువాయి 2లో

# బాధితులకు అండగా ఉంటా

- 'దేశం' పాలనలో మహిళలకు అన్యాయం
- ప్రజా సంకల్పయాత్రలో చేరుకున్న వైఎస్ జగన్



ప్రొద్దుటూరు : ఐదో రోజు ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రొద్దుటూరులోని పుట్టపర్తి తరువాయి 2లో

## విషమంగా
# ఎన్డీ తివారీ ఆరోగ్య పరిస్థితి



న్యూఢిల్లీ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి ఎన్డీ తివారీ (92) ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. గురువారం ఆయన చనిపోయినట్టు సామాజిక మాధ్యమాల్లో వార్తలు రావడంతో స్పందించిన వైద్యులు తాజా బులెటిన్‌ను విడుదల చేశారు. తీవ్ర అస్వస్థతతో రెండు నెలల క్రితం ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన తివారీ ప్రస్తుతం వెంటిలేటర్‌పై శ్వాస తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని వైద్యులు పేర్కొన్నారు.

సెప్టెంబరు 20న తివారీ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురి తరువాయి 2లో

## టేకిట్ ఈజీ



ఇది వరకే బాగుండేది... అసెంబ్లీ సమావేశాల్లో హాయిగా కూర్చొనే వాణ్ణి ! ఈయనతో పాదయాత్ర చెయ్యలేక కాళ్ళు అరిగిపోతున్నాయ్ !

## యాదాద్రిని వణికిస్తున్న
# స్వైన్‌ఫ్లూ

**9మందికి నిర్ధారణ కాగా ముగ్గురి మృతి**

యాదాద్రి: మారుతున్న వాతావరణ పరిస్థితులతో యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యాధులు విజృంభిస్తున్నాయి. స్వైన్‌ఫ్లూ, డెంగీ, మలేరియాతో ప్రజలు ఆస్పత్రుల పాలౌతున్నారు. ఇప్పటివరకు 9 మందికి స్వైన్‌ఫ్లూ నిర్ధారణ కాగా వారిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. కేసుల సంఖ్య పెరగడంతో జిల్లా వాసుల్లో వణుకు పుడుతోంది. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది స్వైన్‌ఫ్లూ కేసులు పెరిగాయి. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 9 మందికి హెచ్1ఎన్1 ఇన్‌ఫ్లూయింజా స్వైన్‌ఫ్లూ ఉన్నట్లు నిర్ధరించారు.






# తపాలా హాకీ పోటీల్లో తమిళనాడు ఛాంపియన్



బెంగళూరు : అఖిలభారత తపాలా శాఖ 31వ హాకీ పోటీల్లో తమిళనాడు జట్టు ఛాంపియన్‌గా నిలిచి కప్‌ను సొంతం చేసుకుంది. ముగిసిన ఈ టోర్నమెంట్ ఫైనల్స్‌లో తమిళనాడు జట్టు 2-1 గోల్స్ తేడాతో ఆతిథ్య కర్ణాటక జట్టుపై విజయం సాధించింది. రాష్ట్ర హాకీ సంస్థ మైదానంలో జరిగిన ఈ పోటీలో విరామం వేళకు విజేత జట్టు 2-0 స్కోరుతో ముందంజలో ఉండేది. ఆట ప్రారంభమైన మూడో నిమిషంలో తమిళనాడు జట్టులో నందకుమార్ తొలి గోల్ సాధించాడు. 24వ నిమిషంలో తిరిగి నందకుమార్ తనకు లభించిన అవకాశాన్ని గోల్‌గా మలిచి తమ జట్టు స్కోరును 2-0తో ముందంజలో నిలిపాడు. హెూరాహెూరీగా జరిగిన ద్వితీయార్థం పోరు 68వ నిమిషంలో కర్ణాటక జట్టు సభ్యుడు రమేష్ ఒక్క గోల్ చేశాడు. ఆతిథ్య కర్ణాటక జట్టు రన్నర్‌అప్ స్థానంతో సరిపెట్టు కుంది. మూడోస్థానం కోసం జరిగిన పోటీలో ఒడిశా జట్టు 3-0 స్కోర్‌తో ఉత్తరప్రదేశ్ జట్టుపై గెలుపొందింది. టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో ఉత్తమ గోల్‌కీపర్‌గా తమిళనాడుకు చెందిన కవేష్‌మనో, నవీన్ శేఖర్, ఉత్తమ హాఫ్‌బ్యాక్‌గా నాగలింగస్వామి ఉత్తమ ఫార్వర్డ్ ఆట గాడిగా నందకుమార్, ఉత్తమ ఆటగాడిగా జితేంద్రకుమార్ యాదవ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు.

# 500 మందికి కృతిమ కాళ్ల పంపిణీలు



బెంగళూరు : దివ్యాంగులుగా అసహాయులైన వారికి సాయం చేయడంలో త ృప్తి ఉందని బెంగళూరు రౌండ్ టేబుల్-7 అధ్యక్షురాలు నితిన్‌బన్సాల్ తెలిపారు. హెల్ప్ సమ్ ఒన్ అభియాన్‌లో భాగంగా జాతీయ అంతర్జాతీయ అంశాల్లో సేవామనోభావం సంస్థగా పేరొందిన రౌండ్ టేబుల్ ఇండియా ఫౌండేషన్ సహ కారంతో బెంగళూరు రౌండ్ టేబుల్ 7, బెంగళూరు లేడీస్ సర్కిల్ (ప్రజాసేవా సంస్థలు) సంయుక్త ఆధ్వర్యంలో 37వ వార్షిక అవయవదానం జరిగింది. ఈ సందర్భంలో నితిన్ బన్సల్ మాట్లాడుతూ నిధుల సేకరణతో 500 కృతిమ కాళ్లను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సహకారసంస్థ అధ్యక్షు రాలు మాధురి గట్టిని, ఉపాధ్యక్షుడు ధీరజ్ బజాజ్ పాల్గొన్నారు. హెల్ప్ సమ్‌వన్ వాక్ అవయవాల మార్పిడి కోసం సేకరించిన నిధుల సంగ్రహణతో కృతిమ కాలు అమర్చేందుకు సాయం అయిందని నిర్వాహకులు తెలిపారు. మహావీర్ ఆసుపత్రిలో వైద్యులు కృతిమ పాదాలను అమర్చారు.

# ఇందిరా జ్యోతి రథానికి ఘనస్వాగతం

కొరాపుట్ : దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వూరేంపునకు ఏర్పాటు చేసిన ఇందిరా జ్యోతి రథానికి కొరాపుట్ జిల్లాలో ఘనస్వాగతం లభించింది. ఇందిరాగాంధీ జీవితఘట్టాలను ప్రచార రథంగా చేసి ఇందిర జ్యోతి పేరిట వూరేగింపు సాగుతోంది. అక్టోబరు 31న ప్రారంభమైన వూరేగింపు నవంబరు 19న పారాదీప్‌లో ముగియనుంది. కొరాపుట్ చేరుకున్న జ్యోతికి ఎమ్మెల్యే క ృష? సాగరియా, సీనియర్ నేతలు స్వాగతం పలికారు.

సిమిలిగుడ: రథానికి శుక్రవారం డుమిరిపుట్, సునాబెడ, దమన్‌జోడి, కక్కిరిగుమ్మ, ఇలా పలు ప్రాంతాల్లో అఖండ స్వాగతం పలికారు. జయపురం నుంచి బయలుదేరిన రథం కొరాపుట్‌కు చేరుకోగా అక్కడ్నించి ఉదయం తిరిగి బయలుదేరింది. ఎమ్మెల్యే క ృష?చంద్ర సాగరియా నేత ృత్వంలో మాజీ ఎమ్మెల్యేలు రామచంద్ర కథమ్, నిమయ్ సర్కార్, నేతలు జగదీష్, ప్రీతమ్ పాఢి తదితరులు పాల్గొని రథంపై ఉన్న జ్యోతి, ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇందిరా ఆశయాలను నెరవేర్చుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందఠరేగా కొరాపుట్ నుంచి దమన్ జోడి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు మోటారు సైకిల్ ర్యాలీని నిర్వహించి రథాన్ని స్వాగతించారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఉద్యోగుల ఎంపిక

బ్రహ్మపుర : బ్రహ్మపుర క్రీడామైదానంలో రెండు రోజులుగా బ్రహ్మపుర, భువనేశ్వర్ సర్కిళ్ల ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి అటవీ విభాగం క్రీడాపోటీలు ముగిశాయి. రెండో రోజు స్థానిక కళ్లికోట కళాశాల ఇండోర్ హాల్లో బ్యాడ్మింటన్, టేబుల్‌టెన్నిస్, బ్రహ్మపుర క్రీడామైదానం ఆవరణలో చదరంగం, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. కాగా 25 డివిజన్ల నుంచి 229 మంది పురుషులు, మహిళా ఉద్యోగులు మొత్తం 24 క్రీడాంశాల్లో పోటీపడి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పోటీల్లో మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు జ్ఞాపికలతో సత్కరించారు. ముగింపు కార్యక్రమంలో గంజాం జిల్లా అటవీ విభాగం అధికారి ఏకేబెహరా మాట్లాడుతూ ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు కాకుండా వారికి గౌరవంగా అభినందనలు తెలిపామని చెప్పారు. వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన వారిలో ఉత్తమ క్రీడాకారులు, క్రీడాకారిణులను ఎంపిక చేసి సుమారు 70 మందిని ఈ నెల 24, 25 తేదీల్లో భువ నేశ్వర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అటవీ విభాగం క్రీడా పోటీలకు పంపిస్తామని బెహరా చెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మపుర ప్రాంతీయ ముఖ్య అటవీ విభాగం అధికారి శశిపాల్ మాట్లాడుతూ జోనల్ స్థాయి పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి శుభా కాంక్షలు తెలిపారు. అలాగే భువనేశ్వర్‌లో జరగ నున్న రాష్ట్రస్థాయి పోటీల్లో, వచ్చే 2018 ఫిబ్ర వరిలో లక్నోలో నిర్వహించనున్న జాతీయ అటవీ విభాగం పోటీల్లోనూ వివిధ క్రీడాంశాల్లో గెలుపొంది రాష్ట్రానికి గుర్తింపు తేవాలని శశిపాల్ ఆకాంక్షించారు.

## పార్లమెంట్ ఎదుట

# టిప్పు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బెంగళూరు : బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మైసూరు పులి టిప్పుసుల్తాన్ విగ్రహాన్ని పార్లమెంట్ భవనం ఎదుట ప్రతిష్ఠించాలని మాజీ శాసనసభ్యుడు వాటాళ్ నాగరాజు డిమాండ్ చేశారు. టిప్పు జయంతి సందర్భంగా ఇక్కడ దేవన హళ్లిలోని టిప్పు పార్కులో ఆయన విగ్రహానికి స్థానిక శాసన సభ్యులు పిళ్ల మునిశామప్పతో కలిసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వాటాళ్ నాగరాజు మాట్లాడుతూ టిప్పు జన్మించిన దేవనహళ్లి అభివృద్ధిపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టి సారిం చాలని సూచించారు. తాము చేసిన పోరాటంవల్ల టిప్పు సుల్తాన్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఆకార్యక్రమాన్ని వ్యతిరేకించడం తగదని అభ్యంతరం తెలిపారు. పార్లమెంట్ భవనం ముందు టిప్పు సుల్తాన్‌విగ్రహం ఏర్పాటుకు సంబంధించి లోక్‌సభ స్పీకర్, ప్రతిపక్ష నేతల్ని కలిసి విజ్ఞప్తి చేస్తా మన్నారు. టిప్పుసుల్తాన్ వంశస్తుడు భక్తార్ అల్లాష్ మాట్లాడుతూ రాజకీయం కోసం కొందరు టిప్పు సుల్తాన్ జయంతిని వ్యతిరేకిం చడం ఖండనీయమన్నారు. వివిధ కన్నడ సంఘాల కార్యకర్తలు టిప్పు విగ్రహానికి పూలమాలలు వేశారు.

# అదుపులోకి మర్కటాలు



భువనేశ్వర్ : గత వారం రోజులుగా బాలాసోర్ జిల్లా నీలగిరి పట్టణంలో ప్రజలపై దాడులు చేసి సంచలనం స ృష్టిస్తున్న మర్కటాలను అటవీ సిబ్బంది అదుపులోకి తీసుకుని కులడిహ అడవుల్లో విడిచిపెట్టారు. నీలగిరి రేంజ్ అటవీ అధికారి అందించిన వివరాల ప్రకారం.. వారం రోజుల్లో నీలగిరి పట్టణంలో 15 మందిని మర్కటాలు గాయపరిచాయన్నారు. దీంతో ప్రజలు ఇంటినుంచి బయటకు వచ్చేందుకు భయపడ్డారు. అటవీ విభాగానికి సమాచారం అందగా నీలగిరి అటవీ విభాగం, సిమిలిపాల్ అటవీ విభాగానికి చెందిన సిబ్బంది గత రెండు రోజులుగా మర్కటాలను అదుపులోకి తీసుకునేందుకు ప్రక్రియ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం మర్కటాలు నీలగిరి జగన్నాథ ఆలయం ప్రాంగణంలోకి చేరుకోగా వలలు ద్వారా ఆరు మర్కటాలను అదుపులోకి తీసుకుని ఆ ప్రాంతంలో ఉన్న కులడిహ అడవిలో విడిచిపెట్టినట్లు తెలిపారు.

## 'పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే సహకరిస్తాం'

చిక్కబళ్లాపుర : పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు డా.కె.సుధాకర్ కోరారు. జిల్లా అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని శాసనసభ్యుడు ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్నాయని, ముందుకు వస్తే సహకరిస్తామని తెలిపారు. ఎస్.ఐ.డి.బి.ఐ. వ్యవస్థాపకుడు సాహుకార్ మాట్లాడుతూ కేంద్రం ముద్రా పథకం కింద రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తోంది.

# ప్రపంచ తెలుగు మహాసభలకు ఖరగ్‌పూర్ తెలుగువారు

ఖరగ్‌పూర్ : తెలంగాణలో అక్కడి ప్రభుత్వం ఆధ్వర్యంలో డిసెంబరు 15నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు రాష్ట్రేతర తెలుగు ప్రాంతాల నుంచి తెలుగువారు, తెలుగు సాంస్క ృతిక సంఘాలు, కళాకారులు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందఠరేగా రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ముఖ్య సమన్వయకర్త రాళ్లపల్లి సుందరరావు మాట్లాడుతూ అధిక సంఖ్యలో రాష్ట్రేతర ప్రాంతాల నుంచి తెలుగువారు ప్రతినిధులుగా వెళ్లడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇందులో ముంబయి నుంచి అత్యధిక సంఖ్యలో తెలుగువారు ప్రతినిధులుగా వెళ్లడానికి సిద్ధమవుతారని పేర్కొన్నారు. 10 రాష్ట్రాల నుంచి సాంస్కృతిక బృందాలు, కళాకారులు ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరవుతున్నట్లు ప్రతిపాదనలు తెలిపారు. ఖరగ్‌పూర్ నుంచి 10 మంది తెలుగువారు ప్రతినిధులుగా వెళ్తారన్నారు. అన్నమయ్య స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్‌కి చెందిన 30మంది కళాకారుల బ ృందం సాంస్కృతిక ప్రదర్శనలకు చంటిప్రసాద్ నేతృత్వంలో బయలుదేరుతుందన్నారు.

అలాగే బళ్లారి నుంచి ఒక నాటిక ప్రదర్శనకు, పూణే నుంచి ఒక సాంస్క ృతిక బృందం, ముంబయి నుంచి రాధామోహన్ బృందం, ఢిల్లీ నుంచి ఒక మహిళా కళాకారుల బృందం, భోపాల్, అహ్మదాబాద్ నుంచి గాయకులు, చెన్నై నుంచి సంగీత విద్యాంసుడు, తమ ప్రదర్శనలివ్వడానికి వస్తున్నారనే ప్రతిపాదనలు ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ అధికారులకు పంపామని రాళ్లపల్లి సుందరరావు తెలిపారు. వారి ఆమోదం కోసం తాము ఎదురు చూస్తున్నామని చెప్పారు.

# 'కళ్లికోటను ఉత్తమ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడం లక్ష్యం'



బ్రహ్మపుర : రాష్ట్రంలోని తొలి క్లస్టర్ విశ్వవిద్యాలయం స్థానిక కళ్లికోట క్లస్టర్ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచంలోనే ఉత్తమ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అమరేంద్ర నారాయణ మిశ్ర చెప్పారు. కళ్లికోట క్లస్టర్ విశ్వవిద్యాలయం తొలి సెనెట్ సమావేశం జరిగింది. స్థానిక కళ్లికోట స్వయం ప్రతిపత్తి కళాశాల ఆవరణలోని స్మార్ట్ తరగతి గదిలో జరిగిన సమావేశానికి ఉపకులపతి ఆచార్య మిశ్ర అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధానాథ్ రథ్, పీజీ కౌన్సిల్ ఛైర్మన్ ప్రతాప్‌చంద్ర ప్రధాన్‌లు పాల్గొన్నారు. శాసనసభ్యులు రమేష్‌చంద్ర చ్యవుపట్నాయక్ (బహ్మపుర), జాకబ్ ప్రధాన్ (జి.ఉదయగిరి), వివిధ విభాగాల అధిపతులు, ఇతర సెనెట్ సభ్యులు సుమారు 25 మంది హాజరయ్యారు. సమావేశానంతరం స్థానిక శాసన సభ్యుడు చ్యవుపట్నాయక్ విలేకరులతో మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలోని అయిదు కళాశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది భర్తీకి ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని పేర్కొ న్నారు. ఉపకులపతి ఆచార్య మిశ్ర విలేకరులతో మాట్లాడుతూ 2018-19 విద్యా సంవత్సరం నుంచి పీజీలో కొత్తగా ఆరు కోర్సులు ప్రారంభమవు తున్నాయని, ఆయా విభాగాలకు గాను ప్రభుత్వం 42 మంది బోధకుల నియామకానికి అనుమతించిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# దేశ వ్యాప్తంగా 48 కేంద్రాలలో గీతం ప్రవేశ పరీక్ష

వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో www.gitam.edu ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

ఏప్రియల్ 11వ తేది నుంచి 26వ తేది వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ విధానంలో గత 10 సంవత్సరాలుగా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయానిదేనని తెలిపారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన వారం రోజులలో అంటే ఏప్రియల్ 30వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని వైస్-చాన్సలర్ తెలిపారు.

గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు లభించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు వెల్లడించారు. గీతం ప్రవేశ పరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కర్ణాటక విద్యార్థులకు 25 శాతం సీట్లు బెంగళూరు కేంపస్‌లో ప్రతిభ ఆదారంగా భర్తి చేస్తామన్నారు.

గీతం ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులలో ప్రతిభ గలవారిని మొదటి సెమిస్టర్ మార్కుల ఆధారంగా ఎంపిక చేసి వారికి మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తామని, ఎమ్‌టెక్ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం స్కాలర్‌షిప్‌లను, రెండవ సంవత్సరం టీచింగ్ అసిస్టెంట్‌షిప్ లను ప్రతిభ ఆధారంగా అందజేస్తామన్నారు. బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నట్లు వైస్-ఛాన్సలర్ తెలిపారు. ఈ ఏడాది కొత్తగా హైదరాబాద్ క్యాంపస్‌లో బిఫార్మసీ కోర్సును విశాఖపట్నం క్యాంపస్‌లో ఎమ్.టెక్.సైబర్ ఫోరెన్సిక్స్ అండ్ ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ కోర్సును, ఎమ్.ఆర్క్ కోర్సును ప్రారంబిస్తున్నామని వైస్-ఛాన్సలర్ తెలిపారు. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ మంజురు చేసిన ప్రాజెక్టులో భాగంగా ఎమ్.టెక్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ కోర్సును నిర్వహిస్తున్నామని వైస్-ఛాన్సలర్ తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్రయోగశాలను నెలకొల్పామని పేర్కొన్నారు.

గీతం విశ్వవిద్యాలయాన్ని టిసిఎస్ సంస్థ 'ఎ' గ్రేడ్ హెూదా గల విద్యా సంస్థగా పరిగణించడం వల్ల విద్యార్థులకు మంచి వేతనంతో ఉద్యోగాలు లభించడంతో పాటు ఆ సంస్థ బోధన, పరిశోధన విభాగాలలో సహకారం అందిస్తుందన్నారు.

గీతం విశ్వవిద్యాలయంలో 2017 విద్యా సంవత్సరానికిగాను జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో ప్రముఖ ఐటి కంపెనీలో ప్రాంగణ నియామకాలలో మొత్తం 1500 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వైస్-ఛాన్సలర్ ప్రకటించారు. ఇందులో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 511 మంది విద్యార్థులను ఎంపిక చేసుకోగా మరో ప్రముఖ ఐటి సంస్థ ఎక్సెంచ్యూర్ 383 మంది విద్యార్థులను, ఐబిఎమ్ సంస్థ 70 మంది విద్యార్థులకు, డెల్లాయిట్ 25 మంది విద్యార్థులకు, వర్చూష, వాల్యూ మూమెంటమ్ సంస్థలు 46 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ ఈ ఐటి కంపెనీలు ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులను ఎంపిక చేసుకోవటం ఈ ఏడాది ఇదే ప్రథమం కావడం విశేషం. వీటితో పాటు మైక్రోసాఫ్ట్, ఫ్యాక్ట్‌సెట్, విఎమ్‌వేర్, ఎన్‌సిఆర్ డేటా, ఫ్యూచర్ ఫస్ట్, టిసిఎస్ కోడ్ విటా, సర్వ్ నౌ, సైబేజ్ వంటి సంస్థలు ప్రాంగణ నియామకాలలో పెద్ద ఎత్తున విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి. వీటిలో సర్వ్ నౌ సంస్థ అత్యధికంగా తాను ఎంపిక చేసుకున్న విద్యార్థులకు రూ. 12.45 లక్షల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేయగా విఎమ్‌వేర్ సంస్థ 11 లక్షల రూపాయల వార్షిక వేతనాన్ని, మైక్రోసాఫ్ట్ సంస్థ 10 లక్షల వార్షిక వేతనాన్ని, ఫ్యూచర్ ఫస్ట్ సంస్థ 9.2 లక్షల వార్షిక వేతనాన్ని, డెల్లాయిట్, ఫ్యాక్ట్‌సెట్ సంస్థలు 6.5 లక్షల రూపాయల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేయడం విశేషం. మారుతి సుజుకిలో ఐదుగురు విద్యార్థులు, ఫియట్ కంపెనీ ముగ్గురు విద్యార్థులు ఎంపికయినట్లు వైస్-ఛాన్సలర్ తెలిపారు.

విలేకరుల సమావేశంలో ప్రొ. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్, అడ్మిషన్ల విభాగం సహాయ డైరక్టర్ ప్రొఫెసర్ నారాయణరావు, అసిస్టెంట్ డైరక్టర్లు జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విషమంగా ఎన్డీ తివారీ ఆరోగ్య పరిస్థితి

కావడంతో ఢిల్లీలోని మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్చారు. అప్పటి నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. వైద్య బృందం ఆయనను 24 గంటలూ పర్యవేక్షిస్తోంది. చికిత్స కొనసాగుతున్నా ఆయన పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదని వైద్యులు తెలిపారు. గత నెల 12న ఆయనను ఐసీయూలోకి మార్చిన వైద్యులు పరిస్థితిలో కొంత మెరుగవడంతో తిరిగి జనరల్ వార్డుకు తరలించారు. అయితే అక్టోబరు 26న ఆయన ఆరోగ్య పరిస్థితి మరోమారు దిగజారడంతో తిరిగి ఐసీయూకి మార్చారు. తివారీకి పక్షవాతం కూడా వచ్చినట్టు వైద్యులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పలుమార్లు కేంద్ర మంత్రిగా పనిచేసిన తివారీ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు.

## బాధితులకు అండగా ఉంటా

సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. నాలుగేళ్ల తెలుగుదేశం పాలన తర్వాత ప్రొద్దుటూరు నగరంలో అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధే పట్టణ పరిసరాల్లో కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలోని జల ప్రాజెక్టులన్నీ వైఎస్ హయాంలో 80 నుంచి 90 శాతం పూర్తయ్యాయని గుర్తు చేశారు. ప్రాజెక్టుల మిగిలిన పనులు ఇప్పటికీ కాలేదంటే టీడీపీ ప్రభుత్వం ఎంతగా విఫలమైందో అర్థమవుతుందని అన్నారు. చంద్రబాబుకు ఎన్నికలప్పుడు మాత్రమే వాగ్దానాలు చేయడం మాత్రమే తెలుసు. ఆ తర్వాత వాటిని ఆయన మర్చిపోతారు. ముఖ్యమంత్రి హోదాలో కడపకు వచ్చి పారిశ్రామిక స్మార్ట్ సిటీ, ఫుడ్ పార్క్, ఉర్దూ యూనివర్సిటీ, గార్మెంట్ క్లస్టర్, ఉద్యానవన యూనివర్సిటీలు వస్తాయని చెప్పారు. ఇవన్నీ వచ్చాయా? మీకు ఎక్కడైనా కనిపించాయా?

ఇలాంటి రాజకీయ వ్యవస్థలు మారాలి. రాజకీయ నాయకులు ఏదైనా చెప్తే చేస్తారు అనే నమ్మకం ప్రజల్లో కలగాలి. మీకు నమ్మకం ఇచ్చేందుకు, తోడుగా నిలిచేందుకు, ప్రతి ఒక్కరినీ కలుస్తూ.. ప్రతి సామాజిక వర్గాన్ని నేను కలుస్తున్నా. 3 వేల కిలోమీటర్ల పాదయాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా మేనిఫెస్టో రూపొందిస్తాం. మేనిఫెస్టోలోని ప్రతి అంశం ప్రతి మాట మీదే. మీ ఆలోచనలే మేనిఫెస్టో. బాబు మాదిరిగా మేనిఫెస్టోలో చెప్పి మర్చిపోం. రేపు అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేస్తాం. చెప్పినవే కాదు చెప్పనివి కూడా చేసి చూపుతాం. విశ్వసనీయతతో కూడిన రాజకీయాలు చేస్తాం. 2024లో కూడా మళ్లీ అధికారంలోకి వస్తామని చెబుతున్నా .

## స్వప్రయోజనాల కోసమే బాబు వెంపర్లాట

శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... దీని వలన అనేక పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వెనకాడుతున్నాయన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ పెద్దలు అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రతి దాంట్లోను దోచుకోవాలనే తాపత్రయపడుతున్నారన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్ ఎవరి వల్ల దెబ్బతిందో ప్రజలందరికీ తెలుసని బొత్స వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎవరయినా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగాలు వస్తాయి. ప్రజలకు ప్రయోజనం చేకూరాలని కోరుకుంటాం. కానీ ప్రభుత్వం పరిశ్రమలు కొత్తగా ఏర్పాటు చేయాల్సి వస్తే టీడీపీ నాయకులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని చూస్తారు. అని అన్నారు.

ప్రజలు ప్రతీది గమనిస్తున్నారని, అధికారంలో ఉన్న పార్టీ... ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని బొత్స అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. అందుకే వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు వారి నుంచి విశేష స్పందన వస్తోందని అన్నారు.

## టీడీపీ నేతలపై రేవంత్ ఫైర్

తెలంగాణ సీఎం కేసీఆర్ రూ. 2 వేల కోట్ల కాంట్రాక్టు ఇచ్చారని అన్నారు. ఇలా కాంట్రాక్టు తీసుకున్న యనమల.. కేసీఆర్ మీద ఈగ నైనా వాలనిస్తారా? అని వ్యాఖ్యానించారు. నన్ను జైల్లో పెట్టిన కేసీఆర్‌కు ఏపీ నేతలు దండం పెడతారా? ఏపీ నేతలు అన్నం పెట్టిన వాళ్లకే సున్నం పెడుతున్నారు. అసలు కేసీఆర్‌కు ఏపీ నేతలు అంతగా మర్యాద చెయ్యాల్సిన అవసరమేంటి? పరిటాల శ్రీరాం పెళ్లిలో కేసీఆర్‌కు వంగి వంగి దండాలు పెట్టారు. అంత సీన్ చేయడం అవసరమా? అదే చంద్రబాబు ఇక్కడికి వస్తే.. కనీసం పట్టించుకునే వాళ్లు లేరు. హైదరాబాద్‌లో పరిటాల శ్రీరాం, పయ్యావుల అల్లుడి భాగస్వామ్యంతో బీర్ల తయారీ కంపెనీకి లైసెన్స్ ఎలా వచ్చింది? అంటూ ఏపీ నేతలపై రేవంత్ రెడ్డి నిప్పులుచెరిగిన విషయం తెలిసిందే.

## అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే

సమస్య కాదని, అది భారత్‌లో అంతర్భాగమని, అక్కడికి మనం ఎప్పుడైనా వెళ్లొచ్చని సీతారామన్ వ్యాఖ్యానించారు. ఇతరులు (చైనా) అభిప్రాయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

ఈ నెల 5న అరుణాచల్‌ప్రదేశ్‌లో రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటించిన సంగతి తెలిసిందే.

# గవర్నర్ నర్సింహన్‌ను కలిసిన ఆదివాసీలు

ఉట్నూరు : అభివృద్ధి, సంక్షేమ పథకాల నుంచి మొదలుకొని ఉద్యోగాలు, ఉపాధి వరకు అన్ని రంగాలలో లంబాడీలు మాకు అన్యాయం చేస్తున్నారని గవర్నర్ నర్సింహన్‌కు కలిసి విన్నవించామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మబొజ్జు పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆదివాసీల ఆర్థిక, సామాజిక స్థితిగతులు, ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయనకు వివరించామన్నారు. రాష్ట్రంలో లంబాడీల జనాభా పెరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా విభాగాలలో లంబాడీ అధికారులు, ఉద్యోగులు పనిచేస్తుండడంతో మాకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు మంజూరు చేయడంతోపాటు ఉద్యోగ, ఉపాధి కల్పనలో అన్యాయం జరుగుతోందన్నారు. గవర్నర్ తప్పకుండా క్షేత్రపర్యటనకు వచ్చి సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే చంద లింగయ్యదొర, ఆదివాసీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆత్రం భుజంగ్‌రావు తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

# జీవామృతం, సేంద్రియ ఎరువులతో సిరులపంట

## ఉద్యాన శాఖ జిల్లా అధికారి సోమిరెడ్డి



మల్దకల్ : జీవామృతం, సేంద్రియ ఎరువులతో ఉద్యాన పంటలు సాగేచేస్తే సిరులు సంపాదించవచ్చని ఉద్యాన శాఖ జిల్లా అధికారి సోమిరెడ్డి అన్నారు. మల్దకల్ మండలం అమరవాయిలో రైతు శేషంపల్లె నందివర్ధన్‌రెడ్డి తోటలో పరంపరాగత్ కృషి వికాస్ యోజన కింద ఏర్పాటు చేసిన రైతుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. రైతు నందివర్ధన్‌రెడ్డి 14 ఎకరాల్లో సాగు చేసిన కిన్నో రకం బత్తాయి తోటలో నాలుగేళ్లుగా జీవామృతం, సేంద్రియ ఎరువులు వాడుతున్నారని, దీన్ని చూపించటానికి ఇక్కడ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రసాయన ఎరువులు అతిగా వాడితే బత్తాయి తోట దెబ్బతిని ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. రసాయన ఎరువులు వాడిన తోటలకు ఒక్కసారిగా సేంద్రియ ఎరువులు జీవామృతం వంటివి వాడరాదని, రసాయన ఎరువులను అంచెలంచెలుగా తగ్గించాలని సూచించారు. సేంద్రియ విధానం వల్ల రైతులకు సాగు ఖర్చు తగ్గి దశల వారీగా ఆదాయం పెరిగుతుందని సూచించారు.

రైతులు పాత పద్ధతులను విస్మరించి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి గోవిందునాయక్ సూచించారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసే తోటల్లో పంట నాణ్యత ఎక్కువగా ఉంటుందని, మెరుగైన ధర లభిస్తుందని తెలిపారు. రసాయన మందులు, ఎరువుల వల్ల భూమి పడవుతోందని మదనాపురం కృషి విజ్ఞానకేంద్రం కూరగాయల శాస్త్రవేత్త సురేష్ సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల భూమి గుల్లబారి వానపాములు అభివృద్ధి చెంది మొక్కలకు సూక్ష్మ పోషకాలు సరైన మోతాదులో అందుతాయని చెప్పారు. రైతు నందివర్ధన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఉద్యాన అధికారి శ్రీనివాసాచారి సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ సహాయ అధికారి మేఘారెడ్డి, రాజశేఖర్, మద్దలబండ ఎంపీటీసీ సభ్యుడు నర్సింహులు, రైతులు కుర్తిరావులచెర్వు నర్సింహారెడ్డి, ఆంజనేయులు, మద్దలబండ మనోహర్‌నాయుడు, రామకృష్ణ, సెరీకల్చర్ అధికారి జనార్దన్, ఏఎస్‌వోలు లక్ష్మన్న, మహేష్, శివ, అరుణమ్మ, ప్రసాద్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల వివరాలు అందించాలి

మెదక్ : ఆయా మండలాల్లో వివిధ శాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వభూముల వివరాలను రెవెన్యూ అధికారులకు అందించాలని పాలనాధికారి భారతి ళికెరి ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ మండలాలు, గ్రామాల్లో ఎంతమేర ప్రభుత్వ భూమి ఉంటే అన్ని వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలకు సంబంధించిన శిఖం భూముల గుర్తింపునకు రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని చెరువులు, కుంటల కింద, ఘనపురం ప్రాజెక్టు కింద అన్ని గ్రామాల్లో సర్వే జరిపి సాగు విస్తీర్ణంపై నివేదికను అందించాలని నీటిపారుదలశాఖ ఈఈ ఏసయ్యను ఆదేశించారు. భూరికార్డుల ప్రక్షాళనను జిల్లాలో వేగవంతం చేయాలని, ఇప్పటివరకు ఎన్ని గ్రామాలు పూర్తి చేశారనే విషయమై తహసీల్దార్లను ఆరా తీశారు. తప్పులు సరిద్దిన తరువాత రైతులకు ధ్రువపత్రాలు అందించి సంతకాలు తీసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరు సర్క్యులర్ 1, 2 ఫార్మాట్లను తప్పనిసరిగా నింపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నిగ్రామాల్లో కుష్టువ్యాధి నిర్ధారణ కోసం సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే బృందాలు గ్రామానికి వచ్చే ముందు టాంటాం వేయించాలని, సర్వే చేశాక వివరాలను బయటపెట్టరని ప్రజలకు వివరించాలన్నారు. సర్వే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు పాలనాధికారికి వివరించారు.

# వేడుకగా విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం



ఖమ్మం : కాకతీయ విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్ పోటీలు ఖమ్మం సర్దార్‌వల్లభాయ్ పటేల్ స్టేడియంలో వేడుకగా జరిగాయి. స్థాయిగల పోటీల కోసం నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు, కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు, నిర్వహణ చేపట్టిన ఖమ్మం ఎస్‌ఆర్‌బీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల అధికారులు, క్రీడాధికారులు, క్రీడాకారుల సమక్షంలో ప్రారంభ వేడుకను ఘనంగా నిర్వహించారు. పూర్తిస్థాయి ఏర్పాట్లతో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలు కావడంతో మూడు పూర్వ ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన డిగ్రీ కళాశాలల నుంచి 370 మంది క్రీడాకారులు రంగంలోకి దిగారు. కాకతీయ విశ్వవిద్యాలయ క్రీడా విభాగం కార్యదర్శి డాక్టర్ గాదేపాణి, ఖమ్మం ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యు. వీరభద్రయ్య, డవైఎస్‌వో పరంధామరెడ్డి పోటీలను ప్రారంభించారు. డాక్టర్ యు.వీరభద్రయ్య అధ్యక్షతన, పీడీ డాక్టర్ రఘునందన్ పర్యవేక్షణలో జరిగిన ప్రారంభ వేడుకలో పీడీ ఎం.అనంతరాములు, అథ్లెటిక్స్ శిక్షకుడు గౌస్, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి షఫీ అహ్మద్, పీడీలు సాంబమూర్తి, సుధాకర్, ఉస్మాన్, బాస్కెట్‌బాల్ శిక్షకుడు సైదులు తదితరులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా మహిళలు, పురుషులకు 23 అంశాల్లో పోటీలు నిర్వహించారు. మూడు రోజులు జరిగే టోర్నీలో జాతీయ అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్ జట్టును ఎంపిక చేస్తామని క్రీడల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ రఘునందన్ చెప్పారు. ఖమ్మం జోన్ హవా: కేయూ అథ్లెటిక్స్ పోటీల్లో ఖమ్మం జోన్ క్రీడాకారుల హవా కొనసాగింది. ముఖ్యంగా పరుగుల్లో ఖమ్మం అథ్లెటిక్స్ అకాడమిలో శిక్షణ పొందుతున్న ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల క్రీడాకారులు రంగంలోకి దిగడంతో ఖమ్మం జోన్‌కు ఆధిక్యం అందిచ్చింది.

# రిమ్స్‌లో మెరుగైన వైద్యం గగనం

## కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నరేష్‌జాదవ్

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర వైద్యం లభించక ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నరేష్‌జాదవ్ ధ్వజమెత్తారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్యం గగనంగా మారిందని మండిపడ్డారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి కోసం కేంద్రం రూ.125 కోట్లు, రాష్ట్రం రూ.25కోట్లు అందజేయగా.. ఇక్కడ నామామాత్రపు వైద్యసేవలు కూడా అందించడం లేదని విమర్శించారు. మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి నివాసంలో ఆయనతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అత్యవసర వైద్యం అందక ఇటీవల అటవీశాఖ ఉన్నతాధికారి మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజలకు వైద్యం అందించేందుకు ఆసుపత్రి ఉందో.. వచ్చిన నిధులను దండుకోవడానికి ఉందో అర్థం కావడం లేదని.. ఇక్కడి పాలన తీరుతో ప్రజలకు ఆసుపత్రిపై అపనమ్మకం కలుగుతోందని విమర్శించారు. రిమ్స్‌లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు ఉన్నప్పటికీ.. వారి కింది స్థాయిలో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను డైరెక్టర్‌గా నియమించారని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రం అందించినా పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు.

సూపర్‌స్పెషాలిటీ సేవల కోసం ప్రభుత్వం రూ.కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇక్కడ మాత్రం ముఖ్యమైన కార్డియాలజీ తదితర వైద్యులు లేరని, ఈఈజీ, 2డీఈకో పరీక్షలు చేసే సాంకేతిక నిపుణులు లేరని పేర్కొన్నారు. వైద్యం కోసం ఆసుపత్రిలో చేరిన అటవీశాఖ అధికారిని కాపాడలేని మంత్రి ఆ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవ్‌రెడ్డి, యాసం నర్సింగ్‌రావు, కల్చప్‌రెడ్డి, సయిద్‌ఖాన్, కందుల సుకేందర్, జఫీఉల్లాఖాన్, అంబకంటి అశోక్, అశోక్‌గౌడ్, వసీం, మాండ్వి రమేష్, ప్రవీణ్‌కుమార్, నాహిద్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

## టీఏపీఆర్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి




కల్వకుర్తి : రాష్ట్రంలోని రాజకీయ నాయకులు తమకు అనుగుణంగా ప్రభుత్వ రంగ సంస్థలను మార్చుకొంటూ వాటి ఆశయాలను నీరుగారుస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత మేధావి వర్గంపై ఉందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో సంఘ ఆధ్వర్యంలో పింఛనుదారులు, విశ్రాంత ఉద్యోగుల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ నాయకుల కనుసైగల్లోనే విద్యా, వైద్య రంగ సంస్థలు నడుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా వారి తీరుతెన్నుల్లో మార్పురాకపోవడంతో అటు ప్రజలు, ఇటు నిరుద్యోగులు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత సమయంలో మన సమస్యలపై ఉద్యమం చేస్తూనే అందరికోసం బాధ్యతగా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలకోసం 50 లక్షల మంది ఎదురు చూస్తుండగా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం మూడేళ్లలో కేవలం 30 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాలను కాకుండా ప్రభుత్వ రంగాలను ప్రోత్సహించడం తగదని, పాలకుల తీరుతో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదముందని విమర్శించారు. పరిశ్రమలకు రాయితీ ఇవ్వమని ఎవరు అడిగారని, ఈ రాయితీ సొమ్ము ప్రజలపై భారం పడదా అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఇంక్రిమెంట్‌తోతపాటు 70 ఏళ్లు నిండిన ప్రతి విశ్రాంత ఉద్యోగికి అదనపు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 24వ తేదీన న చేపట్టిన చలో శాసనసభ కార్యక్రమానికి కదలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు నరహరి, విజయ్‌కుమార్, రామదాసు, ప్రతినిధులు రాజేంద్రబాబు, అంజనయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఆదిలాబాద్ : ప్రజాస్వామ్యంలో అతికీలకమైన ఓటుహక్కు, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థుల్లో అవగాహన పెంచాల్సిన అవసరముందని సంయుక్తపాలనాధి కారి కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఓటరు దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 14న పాఠశాల, కళాశాల స్థాయిలో, 16న జిల్లాస్థాయిలో క్విజ్, ఉపన్యాసపోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల నిర్వహణపై జిల్లా సంయుక్త పాలనాది. కారి తన ఛాంబరులో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం 14-17 సంవత్సరాల లోపు విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొనేలా చూడాలని ప్రిన్సిపళ్లకు సూచించారు. ప్రధానంగా తొమ్మిది, పది, ఇంటర్ విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించాలని, రాబోయే రోజుల్లో ఓటుహక్కును వినియోగించు కునేది వారే కనుక ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకుంటే మంచినేతను ఎన్నుకునే అవకాశముంటుందన్నారు. ప్రతి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో ఈనెల 14న పోటీలు నిర్వహించి వారిలో ప్రతిభ కనబర్చిన ఇద్దరిని ఎంపిక చేయాలన్నారు. వారిని ఆదిలాబాద్‌లోని ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపాలని సూచించారు. జిల్లాస్తాయిలో ప్రతిభ కనపర్చిన వారిని రాష్ట్ర, ఆతర్వాత జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని ఆయాపాఠశాల, కళాశాల విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈసమా వేశంలో డీఆర్వో శంకర్, ఉపవిద్యాధికారి శ్యాంరావు, ఆర్ఐఓ అబ్దుల్ ఖాలిక్, కో-ఆర్డినేటర్ అశోక్, పాలనాప్రాంగణ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రభాకర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## భాజపా నాయకుడు మంత్రి శ్రీనివాస



గోపాల్‌పేట : రాష్ట్రంలో ప్రతి కార్యకర్త భాజపా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర పార్టీ సంస్థాగత కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయం ఆవరణలో భాజపా వనపర్తి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా ఒంటరిగా పోటీ చేసి అధికారాన్ని కైవసం చేసుకునేలా కృషి చేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీలోగా వనపర్తి జిల్లాలోని ప్రతి మండలంలో మండల కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలన్నారు. తరవాత జిల్లా కేంద్రంలో సమావేశాన్ని భారీగా నిర్వహించాలని ఆయన నాయకులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా ఒంటరిగా పోటీచేసి అధికారం కైవశం చేసుకుంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే వనపర్తి జిల్లాలో పార్టీని బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, తండాలకు పార్టీ విస్తరించిందన్నారు. పార్టీ జాతీయ కమిటీ సభ్యురాలు రజని, రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగ్ రావు, నాయకులు సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, బి.కృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పాలన ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. వర్షాభావంతో పంటలు ఎండితే ఆదుకునే దిక్కు లేదని విమర్శించారు. వ్యవసాయ, రాజకీయ తీర్మానాలను నాయకులు ప్రవేశ పెట్టగా.. సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో నేతలు సీతారాములు, జైపాల్‌రెడ్డి, నాగభూషణం, సాయిరాం, మాధవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు నారాయణయాదవ్, అరవింద్‌రెడ్డి, మేకల కృష్ణయ్య, శాంతికుమార్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగర బంద్ ప్రశాంతం

## అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శన

ఖమ్మం : ఖమ్మం కలెక్టరేటును వి. వెంకటాయపాలెంకు తరలించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ కార్యాలయ తరలింపు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖమ్మం నగర బంద్ ప్రశాంతంగా జరిగింది. అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు సీపీఎం, సీపీఐ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, తెదేపా, ప్రజాపంట్, టీవీవీ, విద్యార్థి సంఘాల నాయకులు తెల్లవారుజాము నుంచే రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలు నిర్వహిస్తూ బంద్ పాటించాలని నగర ప్రజలు, వ్యాపార, వాణిజ్య దుకాణాల యజమానులకు విజ్ఞప్తి చేశారు. తెల్లవారు జామున 5గంటలకు నాయకులు ఖమ్మం బస్‌డిపో వద్దకు చేరుకొని బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ఖమ్మం బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ బస్టాండ్ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకుని ధర్నా నిర్వహించారు. దీంతో బస్టాండ్‌లో బస్సులు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. అక్కడి నుంచి భారీ ప్రదర్శనగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ, ఓవర్‌బ్రిడ్జి మీదుగా మూడవ పట్టణప్రాంతం, గాంధీచౌక్, కాల్వొడ్డు, ఓవర్‌బ్రిడ్జి మీదుగా మయూరిసెంటర్, బస్టాండ్‌సెంటర్, జిల్లా పరిషత్ సెంటర్, వైరారోడ్డు మీదుగా ఖమ్మం కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రదర్శన ఆద్యంతం దుకాణాలను మూసివేయించుకుంటూ కొనసాగింది.

ఆందోళనకారులు ఒక్కసారిగా కలెక్టరేట్‌లోకి చొచ్చుకొనిపోయేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన కొనసాగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. శాంతించాలని పోలీసులు విజ్ఞప్తిచేసినా వారు పట్టించుకోలేదు. ఎంతకీ ఆందోళన విరమించకపోవడంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే, మంత్రి, నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే అజయ్‌కుమార్ అడగడం, మంత్రి స్పందించడం అంతా మోసమేనన్నారు. నిజంగా వారు కార్యాలయం తరలింపునకు వ్యతిరేకం అయితే వారు కూడా తమతో కలిసి ఆందోళనల్లో పాల్గొనాలని సవాలు విసిరారు. ఇప్పటికీ కలెక్టర్ కార్యాలయ తరలింపును మానుకోకపోతే జిల్లా బంద్ నిర్వహించడమే కాకుండా, భవిష్యత్‌లో తీవ్రమైన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. నగరంలో మధ్యాహ్నం వరకు బంద్ ప్రభావం కనిపించింది. ఆ తర్వాత నుంచి వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరుచుకున్నాయి. బంద్ ప్రచారం రెండురోజులుగా సాగుతుండటంతో ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాలల వద్దకు చేరుకున్న విద్యార్థి సంఘాల నాయకులు వాటిని మూసివేయించారు. బంద్, ఆందోళన కార్యక్రమాల్లో కలెక్టర్ కార్యాలయ తరలింపు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్, కోకన్వీనర్ డాక్టర్ భారవి, డాక్టర్ కేవీ కృష్ణారావు, అఖిలపక్ష పార్టీల నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, బాగం హేమంతరావు, తుళ్లూరి బ్రహ్మయ్య, వై. విక్రమ్, ఎం.వెంకన్న, సీవై పుల్లయ్య, నున్నా నాగేశ్వరరావు, ఆవుల అశోక్, శిరోమణి, ఆవుల వెంకటేశ్వర్లు, మంగతాయి, ఝాన్సీ, జానిమియా, మహ్మద్ సలాం, బాలగంగాధరతిలక్, దీపక్‌చౌదరి, బండి మణి, తాజుద్దీన్, పాషా, అఫ్రోజ్‌సమీనా, యర్రా శ్రీకాంత్, బాణోత్ భద్రూనాయక్, ఫజల్, మెహరున్నీసాబేగం, బండి పద్మ, బాగం అజిత, గట్టు రమాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సంక్లిష్టంగా శాంతిస్థాపన

గత దశాబ్దంన్నరలో చర్చలు అనేక దశలుగా సాగాయి. మాజీ కేంద్ర మంత్రి కె.సి. పంత్, కశ్మీర్‌లో ప్రస్తుతం గవర్నర్‌గా ఉన్న ఎన్.ఎన్. వోహ్రా గతంలో చర్చలకు ప్రాతినిధ్యం వహించారు. ముగ్గురు సభ్యుల కమిటీ కూడా కొంత కాలం చర్చలు జరిపింది. ఇప్పుడు దినేశ్వర్ శర్మ నియామకం కూడా ఇదే ప్రయత్నాలకు కొనసాగింపు. కశ్మీర్ సరిహద్దులో ఉన్న రాష్ట్రం. పక్కన పాకిస్థాన్ తీవ్రవాదాన్ని ఎగదోస్తున్నది. కశ్మీర్‌లో సాధారణ ప్రజలకు ప్రభుత్వ చర్యల పట్ల విశ్వసనీయత లేదు. ఈ పరిస్థితుల్లో శాంతి స్థాపనకు ఎంతో సహనంతో ప్రయత్నాలు జరగాలె. రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవు. కానీ అంతిమంగా చర్చల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందనే స్పృహతో వ్యవహరించాలె. రక్తమోడుతున్న కశ్మీర్ లోయలో శాంతిస్థాపన మరింత సంక్లిష్టంగా మారినట్టు కనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి దినేశ్వర్ శర్మ కశ్మీర్ పర్యటన ఏ మాత్రం ఆశాజనకంగా జరుగలేదు. శర్మ గవర్నర్‌ను, ముఖ్యమంత్రిని కలుసుకోవడం సాధారణమే. ప్రతిపక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్‌లో శర్మ పర్యటన పట్ల ఆసక్తి వ్యక్తం కాలేదు. శర్మ నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లాతో చర్చించారు. కానీ నేషనల్ కాన్ఫరెన్స్ ప్రతినిధి బృందం శర్మను కలువ లేదు. శర్మ ఒమర్ అబ్దుల్లాను కలిసింది వ్యక్తిగత స్థాయిలోనే అని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటించింది. తమ నాయకుడు చర్చలలో పాల్గొన్నట్టు అంగీకరించడానికి కూడా నేషనల్ కాన్ఫరెన్స్ సంకోచిస్తున్నది. మొదట శర్మ కర్తవ్యమేమిటో స్పష్టం చేయాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రశ్నించింది. కశ్మీర్‌లో మూడు రోజుల పాటు మకాం వేసిన శర్మను దాదాపు డెబ్బయి ప్రతినిధి బృందాలు కలుసుకున్నట్టు చెబుతున్నారు. కానీ ఇవేవీ చెప్పుకోదగిన సంస్థలు కాదు. కశ్మీర్‌లో అశాంతిని సృష్టిస్తున్న వేర్పాటువాదులు ఎవరూ శర్మను కలుసుకోలేదు. వేర్పాటువాదులలో భిన్న వర్గాలున్నాయి. వీరిలో ఉదారవాదులు చర్చల పట్ల సుముఖంగా ఉంటారు. భారత్ పట్ల వ్యతిరేకతను ప్రదర్శించరు. ఇటువంటి వారిని కూడా కేంద్రం చర్చలలో భాగస్వాములను చేయలేకపోయింది. వేర్పాటువాదుల సంగతెట్లా ఉన్నా, సాధారణంగా కశ్మీర్‌లోయలోని వ్యాపార సంఘాలు, పర్యాటక సంస్థలు శాంతి చర్చలకు సముఖంగా ఉంటాయి. కానీ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిని ఈ సం స్థలు కూడా శర్మను కలుసుకోకపోవడం ఆశ్చర్యకరం. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చినప్పటికీ శర్మ పరిధి ఏమిటి, లక్ష్యమేమిటనేది మొదటి నుంచి అస్పష్టంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం కశ్మీర్ విషయంలో ఎటువంటి విధానం అనుసరించదలుచుకున్నదనేది కశ్మీర్‌లోని రాజకీయ శక్తులకే కాదు, ఢిల్లీలోని రాజకీయ పక్షాలకు కూడా అర్థం కావడం లేదు. కొద్దికాలం కిందట మాజీ ప్రధాని మన్మోహ న్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం కశ్మీర్‌లోయలో రెండు రోజులు పర్యటించినప్పుడు విశేష స్పందన కనిపించింది. ప్రతిపక్షాలతో పాటు, బార్ అసోసియేషన్, వాణిజ్య సంఘాలు, పర్యాటక సంఘాలు ఆయనను కలుసు కున్నాయి. అనేక ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. దినేశ్వర్ శర్మ పర్యట న మాత్రం పెద్దగా స్పందన లేకుండానే గడిచింది. దినేశ్వర్ శర్మ నియామకం జరిగిన తరువాత కేంద్ర స్థాయిలో కొందరు మంత్రుల ప్రకటనలు తప్పుడు సంకేతాలు ఇచ్చాయనే అభిప్రాయం ఉన్నది. కేంద్రం చర్చలను మొక్కుబడిగా సాగిస్తున్నదనే అభిప్రాయం ఏర్పడ్డది. అందువల్లనే చర్చలకు సుముఖంగా ఉండే తీవ్రవాద సంస్థలు కూడా వెనుకాడాయని అంటున్నారు. చర్చలకు రాజకీయవాదిని నియమిస్తే బాగుండేదనే సూచన కూడా ఉన్నది. దినేశ్వర్ శర్మ గూఢచార సంస్థ (ఐబీ) డైరెక్టర్‌గా పనిచేశారు. జాయింట్ డైరెక్టర్ హోదాలో ఇస్లామిక్ ఉగ్రవాదం విభాగానికి అధిపతిగా ఉన్నారు. జమ్ముకశ్మీర్‌లో సీఆర్‌పీఎఫ్ అధిపతిగా కూడా వ్యవహరించారు. కశ్మీర్ వ్యవహారాలపై శర్మకు అనుభవం ఉన్నది. మొదట శర్మ ఇచ్చే నివేదికను పరిశీలించిన తరువాత తదుపరి అడుగులు వేయాలని కేంద్రం భావిస్తున్నట్టు హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాటలను బట్టి తెలుస్తున్నది. అందువల్ల శర్మ పర్యటన నిరాసక్తంగా గడిచినప్పటికీ, విఫలమైందని ఈ దశలో చెప్పలేం. దినేశ్వర్ శర్మను ప్రతినిధిగా పంపించినప్పటికీ కశ్మీర్‌లో కఠిన విధానం అనుసరించాలని ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్ణయించిందనేది స్పష్టం. ఈ ఏడాది ఆపరేషన్ ఆలౌట్ అంటూ మిలిటెంట్ల ఏరివేత చర్య ప్రారంభించింది.

# అప్పుల్లో కూరుకుపోయిన చైనా..!




బీజింగ్: ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా ప్రస్తుతం అప్పుల వూబిలో కూరుకుపోయిందట. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ జౌ జియోచౌన్ అన్నారు.

ఈ మేరకు దేశ ఆర్థిక వ్యవస్థపై జౌ రాసిన ఆర్టికల్‌ను చైనా సెంట్రల్ బ్యాంక్ తన వెబ్‌సైట్లో ఉంచింది.

తీవ్రస్థాయిలో ఉన్న అప్పుల కారణంగా చైనా ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడుతోందని పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా గవర్నర్ జౌ అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తుల్లో మరిన్ని ఆర్థిక సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు. భవిష్యత్ సమస్యలను నివారించేందుకు ఆర్థిక సంస్కరణలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని జౌ సూచించారు.

ఆర్థిక సంక్షోభం రాకుండా ఉండాలంటే జోంబీ కంపెనీలు(అప్పుల్లో కూరుకుపోయిన కంపెనీలు) తీసేయాలని సూచనలు చేశారు. అప్పులు, వాటి వడ్డీ కట్టలేని స్థితిలో ఉన్న సంస్థలు అలాగే కొనసాగితే అది దేశ ఆర్థిక వ్యవస్థ, ఉపాధికి ముప్పు కలిగిస్తుందని జౌ అభిప్రాయపడ్డారు. 15ఏళ్లుగా చైనా సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌గా పనిచేస్తున్న జౌ త్వరలో రిటైర్ కాబోతున్నారు.

## ఎన్నికలకు ముందే గుజరాత్‌కు థ్యాంక్స్ చెప్పిన చిదంబరం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పీ చిదంబరం నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గుజరాత్ శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే జీఎస్‌టీ శ్లాబుల్లో మార్పులు చేశారని దుయ్యబట్టారు. ఆయన ఓ ట్వీట్‌లో థ్యాంక్యూ గుజరాత్, పార్లమెంటు, ఇంగిత జ్ఞానం చేయలేని పనిని మీ ఎన్నికలు చేయగలిగాయి అని పేర్కొన్నారు.

మరో ట్వీట్‌లో కాంగ్రెస్ చెప్పిందే నిజమని తేలింది. నేను చెప్పిందే నిజమని రుజువైంది. జీఎస్‌టీని 18 శాతానికి పరిమితం చేయడం సమంజసమని ఇప్పుడు గుర్తించబడింది అని పేర్కొన్నారు.

జీఎస్‌టీ కౌన్సిల్ నిర్వహించిన సమావేశంలో సామాన్యులు ఉపయోగించే అనేక వస్తువులు, సేవలపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. గతంలో 28 శాతం శ్లాబులో 227 ఐటమ్స్ ఉండేవి, తాజాగా కేవలం 50 మాత్రమే ఉన్నాయి.

# శాకాహారులకే బంగారు పతకం

### : పుణే విశ్వవిద్యాలయం



పుణే : సావిత్రిబాయ్ పూలే పుణే విశ్వవిద్యాలయం జారీ చేసిన సర్క్యులర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాన్ సైన్స్ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి/విద్యార్థినికి బంగారు పతకం ప్రదానం చేసేందుకు నియమ, నిబంధనలు ఈ సర్క్యులర్‌లో ఉన్నాయి. చదువులో ప్రతిభ చూపడంతోపాటు శాకాహారి, మద్యపానం చేయకుండా ఉండటం తప్పనిసరి అని నిబంధనలు చెప్తున్నాయి. దీంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

యోగ మహర్షి రామచంద్ర గోపాల్ షేలార్ వురవు షేలార్ మామా స్మారకార్థం ఏర్పాటైన ట్రస్టు ఈ బంగారు పతకాలను 2006 నుంచి బహూకరిస్తోంది. సైన్స్, నాన్స్ సైన్స్ విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ప్రతిభ చూపినవారిని ప్రోత్సహిస్తోంది. ఒక ఏడాది సైన్స్ విద్యార్థికి ఇస్తే, మరో ఏడాది నాన్ సైన్స్ విద్యార్థికి ఇస్తోంది. 2016-17 విద్యా సంవత్సరంలో నాన్ సైన్స్ విభాగంలో బంగారు పతకం ఇచ్చేందుకు పుణే విశ్వవిద్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది. శాకాహారం మాత్రమే తినడం, మద్యపానం చేయకుండా ఉండటంతోపాటు నృత్యం, గానం, రంగస్థలం వంటి కళల్లో ప్రతిభ ఉండాలని, అంతేకాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విశ్వాసం ఉండాలని, రోజువారీ జీవితంలో వీటిని ఆచరించేవారు బంగారు పతకం పొందేందుకు అర్హులని తెలిపింది. యోగా, ప్రాణాయామం, ధ్యానం చేసే విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంది.

దీనిపై విమర్శలు రావడంతో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అరవింద్ షాలిగ్రామ్ మీడియాతో మాట్లాడారు. ఈ సర్క్యులర్ చాలా పాతదని, యోగ మహర్షి షేలార్ మామా ట్రస్టు తమకు ఇచ్చిన పాత సర్క్యులర్‌లో తేదీలను మాత్రమే మార్చుతూ ఉంటామని చెప్పారు. దీనిలోని నియమ, నిబంధనలను ట్రస్టు నిర్ణయించిందని, విశ్వవిద్యాలయానికి సంబంధం లేదని తెలిపారు.

## సినిమా విడుదలకు ముందే దర్శకుడు ఆత్మహత్య

ముంబై: భోజ్‌పురి సినీ దర్శకుడు షాద్‌కుమార్ ముంబైలోని మీరా రోడ్డులోగల తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్‌కుమార్(50) అసలు పేరు రామ్‌షాద్ అహ్మద్. అతని భార్య బానో ఏదో పనిమీద బయటకు వెళ్లి, ఇంటికివచ్చేసరికి భర్త ఉరి వేసుకున్న స్థితిలో వేలాడుతూ కనిపించాడు. వైద్యులు అతని మృతిని నిర్ధారించారు. షాద్ కొంతకాలంగా సినీరంగంలో పలు సమస్యలు ఎదురై డిప్రషన్‌తో ఉంటున్నాడని భార్య తెలిపింది. ఏక్ లైలా తీస్ ఛైలా, ఛైల్ తోహ్రా సే ప్యార్, తుమ్హారే ప్యార్ కీ కసమ్ తదితర చిత్రాలకు షాద్ దర్శకత్వం వహించారు. ఆయన దర్శకత్వం వహించిన తదుపరి చిత్రం స్వర్గ్ నవంబరు 24 విడుదల కానుంది. షాద్ ఫొటోగ్రాఫర్‌గా తన కెరియర్ ప్రారంభించారు.

# సమకవియం

## శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంగ్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

# పంచాంగం

మాసం : కార్తీక, తిథి : నవమి సా. 4.16
మఖ మ. 3.42వ.రా. 11.29ల 1.02

ఆదివారం
12-11-2017

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.

# శ్రీరామదూత శిరసా: నమామి:

## సంకీర్తన



అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్ధుల వికాసము శ్రీరామ చంద్రులవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్థించిన భక్తులకు వెల్లప్పుడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్చరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్భగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్ధులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం ఆమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, "యుద్ధంలో ఆంజనేయుడు చూపించన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడంలో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజనేయుని స్మరణ అమోఘుమైన ఫలాన్ని సాధిస్తుంది.జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజనేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు,నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉపదేశిస్తూ "త్రాసులోని ఒక పళ్లెంలో సమస్త మహామంత్రాలను అనంత కోటి జ్ఞాన ధ్యానాది సాధనాఫలాలను ఉంచి, రెండవపళ్లెంలో కేవలం శ్రీ రామనామాన్ని ఉంచితేచాలు అవన్ని కలిసినా సరితూగవు"అంటాడు.

శ్రీరామనామాన్ని జపించేవారిపట్ల ఆంజనేయస్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరికలను తప్పక తీరుస్తాడు.

"సమస్తరోగాములకు ఒకే ఒక దివ్యౌషథం కలదు. అదియే భగవన్నామం"

మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేదికాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు. మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్థులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు.



ఆధ్యాత్మీక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును, మనసును దూరం చేసినప్పడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించగలగినదే మననకు తొలగించుకోవాలి. అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.

## మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలి



భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో శిక్షణ ఐపీఎస్ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతరించి పోతున్న అడవులను రక్షించడంతో పాటు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న హరితహారం పథకం గురించి తెలుసుకున్నారు. భిక్కనూరు మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. తామందరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి సివిల్స్ సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచి లక్ష్యం నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి మద్దిశ్యామల, ఏఎంసీ ఛైర్మన్ బాణాల అమృతారెడ్డి, ఉప సర్పంచి బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, భూంరెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లలిత, ఎంపీడీవో గోపాల్‌రావు పాల్గొన్నారు.

## బాలల హక్కులు పరిరక్షిద్దాం

మెదక్ : బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మెదక్‌లో నిర్వహించిన మారథాన్ ఉత్సాహంగా సాగింది. స్థానిక బోధన్ చౌరస్తాలోని ధ్యాన్‌చంద్ విగ్రహం వద్ద పాలనాధికారి భారతి శికెరి జెండా వూపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాందాస్ చౌరస్తా వరకు మారథాన్ కొనసాగింది. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ బాలల హక్కులను అందరూ కలిసి రక్షించాలనే ఉద్దేశంతో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు, పని చేసే పిల్లలు, చిన్నారులపై హింస తదితర ఘటనలు ఎవరి దృష్టికైనా వస్తే 1098కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్వో రాములు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారి జ్యోతిపద్మ, జిల్లా సంక్షేమాధికారులు కోటాజీ, సుధాకర్, డీఏవో పరశురాంనాయక్, నీటిపారుదల శాఖ ఈఈ ఏసయ్య, డీఎస్‌వో రేవతి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, మత్స్యశాఖ ఏడీ లక్ష్మినారాయణ, బాలల సంరక్షణ అధికారి రామకృష్ణ, పీఈటీలు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు: జేడీఏ

రఘునాథపాలెం : సేంద్రియ సాగు పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారిణి ఝాన్సీ లక్ష్మీకుమారి రైతులకు సూచించారు. రఘునాథ పాలెం మండలం పంగిడి పంచాయతీ కేవీ బంజర గ్రామంలో పరంపరాగత్ కృషి వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రైతులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జేడీఏ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. సేంద్రియ పద్ధతి ద్వారా వ్యవసాయ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. సాగులో యాంత్రీకరణ విధానాలు అవలంభించడం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ పని జరిగేలా చూసుకోవచ్చన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించడంపై రైతులకు అవగాహన ఎంతో అవసరమన్నారు. వాతావరణ అనుకూలిత, ఉద్యానపంటలు, పండ్లు, కూరగాయలు సాగు చేసి లాభసాటి వ్యవసాయం చేయాలని రైతులకు జేడీఏ సూచించారు. ఈ సందర్భంగా రైతులకు వాన పాములను వినియోగించి సేంద్రియ ఎరువు, జీవామృతం తయారీ విధానాలను వివరించారు. రైతులకు జీవ ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే గ్రామ రైతులు తయారు చేస్తున్న వర్మీకంపోస్టు యూనిటను రైతులు, అధికారులు సందర్శించారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న రైతు గుండా మనోహర్‌రెడ్డిని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు అజ్మీరా ఈరూనాయక్, ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, ఏవో ఇంటూరి భాస్కరరావు, ఏఈవోలు కుమార్‌రాజా, బుచ్చి బాబు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## పశువులకు సమతుల ఆహారం అందించాలి

### విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్

మహబూబ్‌నగర్ : పాడి రైతులు తమ పశువులకు సమతుల ఆహారాన్ని అందించాలని జిల్లా విజయ డెయిరీ సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ సూచించారు. తద్వారా పాల ఉత్పత్తి పెంచుకోవచ్చని అన్నారు. నేషనల్ ప్లాన్ డెయిరీ సహకారంతో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పశువులకు ఒకే రకం ఆహారం అందించటంతో ప్రయోజనం ఉండదన్నారు. పచ్చిమేతతో ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని, మినల్ మిక్షర్ అందించాలని విజయ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో సమతుల ఆహార శిక్షకుడు కాంతం, అధికారులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన 20 మంది గ్రామ సంఘాల అధ్యక్షులకు ప్రభుత్వం సరఫరా చేసిన ల్యాప్‌టాప్‌లను అందించారు.

## రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి

ఖమ్మం : తమకు అవసరమైనన్ని సౌకర్యాలు కల్పిస్తేనే వ్యవసాయ రంగం ముందుకు సాగే అవకాశం ఉందని పలువురు రైతులు తెలిపారు. ఖమ్మంలోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి 20మంది ముఖ్యమైన రైతు ప్రతినిధులు పాల్గొని వారు ఎదుర్కొనే సమస్యలను ఏకరవు పెట్టారు.

ప్రధానంగా నకిలీ విత్తనాలు, పురుగు మందులతో తీవ్రంగా నష్టపోతున్నట్లు చెప్పారు. వ్యవసాయ మార్కెట్లలో దోపిడీని అరికట్టాలని కోరారు. రైతులు పండించిన పంటలకు కూడా సరైన మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఝాన్సీలక్ష్మి కుమారి, సీజీజీ ప్రతినిది ఏడీఏ పద్మజ, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మలతో పాటు రెండు జిల్లాల వ్యవసాయ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి చాటాలి

### - మంత్రి పోచారం

### ప్రారంభమైన రాష్ట్రస్థాయి కుస్తీపోటీలు



నిజాంసాగర్ : క్రీడాకారులు పోటీలో తలపడినప్పుడు గెలుపు ఓటమిలు ఉంటాయి.. వాటన్నింటిని పక్కన పెట్టి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పిట్లం మండల కేంద్రంలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల ప్రారంభ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండేతో కలిసి పాల్గొన్నారు. గెలుపోటములు సహజం ప్రతి క్రీడాకారుడు తన సత్తానే వేదికల ద్వారానే నిరూపించుకోవాలని చెప్పారు. పోటీ ప్రపంచంలో చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అప్పుడే అనుకున్న గమ్యాన్ని చేరుతామన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో అట్టహాసంగా ప్రారంభమైన పోటీలలో పాల్గొనేందుకు తెలంగాణలోని పాత 10 జోన్ల పరిధిలోని 31 జిల్లాల నుంచి 310 మంది క్రీడాకారులు (బాల-బాలికలు) పాల్గొన్నారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో వేడుకలను ప్రారంభించారు. ముందుగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి క్రీడా జెండాను ఎగురవేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా క్రీడాకారుల పరిచయ కార్యక్రమం గౌరవ వందనం స్వీకరించారు. ఈనెల 12న పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, ఎంపీపీ రజనీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## గజ్వేల్‌లో అట్టహాసంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



గజ్వేల్ : గజ్వేల్ వేదికగా మూడు రోజులపాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పాఠశాల(అండర్ 19) కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పది జిల్లాల నుంచి 20 జట్లుగా క్రీడాకారులు, జట్ల మేనేజర్లు, కోచ్‌లు తరలొచ్చారు. ఉదయం 10.30 సమయంలో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ భూంరెడ్డి, జీపీఎస్పీ ఛైర్మన్ భాస్కర్ చేతుల మీదుగా పోటీలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నర్సారెడ్డి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, షాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించారు. విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక సారథి కళాకారుల నృత్యాలు, గజ్వేల్ జీడీఆర్ పాఠశాల విద్యార్థులు చేసిన స్వాగతగీతాన్ని తిలకించారు. క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట: ఎంపీ

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు.

క్రీడల ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో క్రీడల నిర్వహణకు నిధులు మంజూరుచేసి గ్రామీణ క్రీడాకారులు ఉన్నతంగా రాణించేలా కృషి చేస్తున్నారన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరించి నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జీపీఎస్పీ ఛైర్మన్ భాస్కర్, వైస్ ఛైర్మన్ అరుణ, ఎంపీపీ మల్లయ్య, పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుజాత, పీడీలు ఎలియాస్‌రాజ్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

తొలిరోజు విజేతలు: బాలికల విభాగంలో హైదరాబాద్ జట్టుపై కరీంనగర్ జట్టు గెలుపొందిది. బాలుర విభాగంలో నల్లగొండపై కరీంనగర్, హైదరాబాద్‌పై ఆదిలాబాద్, నిజామాబాద్‌పై మహబూబ్‌నగర్, ఖమ్మం జట్టుపై మెదక్ జట్లు గెలుపొందాయి.

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో అడుగడుగునా అవాంతరాలు ఎదురయ్యాయి. నిర్వహణపై ఎవరూ పెద్దగా శ్రద్ధ చూపకపోవటంతో వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. మైదానాలలో రాళ్లతో కూడిన మట్టిని చదునుచేయటంతో చాలామంది క్రీడాకారులు తొలిరోజు గాయాలపాలయ్యారు. అమ్మాయిలు మోకాళ్లు, అబ్బాయిలకు తలలకు తీవ్ర గాయాలై రక్తం కారింది. మైదానాల్లో కొన్నిచోట్ల కట్టె పొట్టు పోసినా.. పెద్దగా ఫలితం లేకపోయింది. సభాప్రాంగణంలో వీధిదీపాలు లేకుండా పోయాయి. సభా వేదికపై కూడా విద్యుత్తు సరిగా లేక కొంతసేపు చీకట్లోనే నృత్యాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ.. ఈ పరిస్థితిని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. మైకు కూడా తరచూ మైరాయించటంతో ఎవరూ సరిగా మాట్లాడలేకపోయారు. నిర్వహణలో కొంత లోపం ఏర్పడిందని, అతిథులు ఏమీ అనుకోవద్దని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సుజాత తన ప్రసంగంలో చెప్పుకురావటం కొసమెరుపు. మిగిలిన రెండు రోజుల్లోనైనా సరైన ఏర్పాట్లు చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

## సమస్య పరిష్కారమయ్యేవరకు పాఠశాలకు రావొద్దు

### ఉపాధ్యాయినికి తీర్మాన ప్రతిని అందజేసిన గ్రామస్థులు

ఇంద్రవెల్లి : ఆదివాసీల హక్కులను, రాయితీలను పొందుతున్న లంబాడాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేవరకు పాఠశాలకు లంబాడా ఉపాధ్యాయులు రావద్దని గిన్నెర గ్రామస్థులు తీర్మానించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామస్థుల తీర్మానపత్రాన్ని ఉపాధ్యాయురాలు స్వాతికి అందచేసి పాఠశాల ను వదలి వెళ్లాలని గ్రామస్థులతో పాటు విద్య కమిటీ ఛైర్మన్ మెస్రం రంభ బాయి, ఆదివాసీ నాయకులు అర్క కమ్ము, గ్రామ పటేల్ మెస్రం ఇస్తారి, పెద్దలు బాదిరావు, మహిళలు ఉపాధ్యాయురాలితో తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు, ప్రధాన్ పురోహిత్ సేవా సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు అర్క కమ్ము మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపి ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్తున్న ఆదివాసీల పట్ల లంబాడా లు ప్రసార మాధ్యమాలైన వాట్సాఫ్‌లో కించపరిచే విధంగా సమాచారం ఇస్తున్నారని, వీరిపై పోలీసులు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు ప్రభుత్వంతో తమ హక్కుల కోసం పోరాటం చేస్తే లంబాడాలు తమను రెచ్చకొడుతున్నారని ఆరోపించారు.

## గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



వనపర్తి : క్రీడలు ఆనందం, ఆహ్లాదం కోసమేనని.. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో బాలకృష్ణయ్య క్రీడా మైదానంలో 63వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాలుర ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలిస్తేనే విజయం సాధించినట్లు కాదని.. ఆడినా విజయం సాధించినట్లేనని అన్నారు. నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల ఫుట్‌బాల్ జట్లు 10 పాల్గొన్నాయి. లీగ్ విధానంలో క్రీడలను నిర్వహిస్తున్నారు.

జిల్లా కేంద్రంలో ప్రారంభమైన క్రీడలు తొలి రోజున ఉత్సాహంగా జరిగాయి. క్రీడాకారులు ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. నిర్వాహకులు క్రీడల వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్ జట్టు మెదక్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. నిజామాబాద్ జట్టు రంగారెడ్డి జట్టుపై 1-0 తేడాతో విజయం సాధించింది. హైదరాబాదు జట్టు ఆదిలాబాదు జట్టుపై మూడు గోల్స చేసి గెలిచింది. వరంగల్, కరీంనగర్ మ్యాచ్ 1-1 గోల్స్‌తో డ్రా అయింది. మహబూబ్‌నగర్ జట్టు ఖమ్మం జట్టుపై ఒక గోల్ చేసి విజయం సాధించింది. నిజామాబాద్ జట్టు నల్గొండ జట్టుపై 1-0 తేడాతో విజయం సాధించింది.

అనంతరం శాసనసభ్యుడు జి.చిన్నారెడ్డి క్రీడామైదానాన్ని సందర్శించి క్రీడలను పరిశీలించారు. కార్యక్రమం లో పురపాలక సంఘం అధ్యక్షుడు రమేశ్‌గౌడు గ్రంథాలయ సంస్థ వనపర్తి జిల్లాశాఖ అధ్యక్షుడు బి.లక్ష్మయ్య, డీఐఈవో సింహయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు మద్దిలేటి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోనూరు యాదగిరి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కేల్‌ఐ స్పోర్ట్స్ ప్రతినిధి కృష్ణకుమార్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సుధీర్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి సురేందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరెూ,భ్ద రాంచంద్రయ్య, పాపిరెడ్డి, వెంకటేశ్వర్లు, తిరుపతి, రాజేందర్, షబ్బీర్, కీజర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విద్యుత్తు ఉద్యోగుల క్రీడలు

### హాజరైన టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు

మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడ పోటీలు ముగిశాయి. మూడు రోజులపాటు రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి సంబంధిత శాఖ క్రీడాకారులు హాజరయ్యారు. స్థానిక రంగంపేటలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో తెలంగాణరాష్ట్ర విద్యుత్ ట్రాన్స్‌కో, డిస్కం ఈ పోటీలను నిర్వహించాయి. పోటీల నిర్వాహకుడు జగన్నాథరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలకు టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై బ్యాడ్మింటన్, చదరంగం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యుత్‌శాఖలో ఇంతటి ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఉండటం అభినందనీయమన్నారు. మంచిర్యాల జిల్లా విద్యుత్ క్రీడల నిర్వాహక కార్యదర్శి చీకటి శ్రీనివాస్‌తో పాటు ఏర్పాట్లు చేసిన నిర్వాహకులను, అకాడమీ సభ్యులను కొనియాడారు. వారికి ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో సీజీఎం(ఎమ్మార్టీఈ) నగేష్, ఉమ్మడిజిల్లా ఎస్‌ఈ చౌహాన్‌జైవంత్‌రావు, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల ఎస్‌ఈలు మేక రమేష్‌బాబు, బీకంసింగ్, జెడ్.ఉత్తమ్, డీఈలు నాగేశ్వరరావు, శ్రీధర్, రాజన్న, బద్రుపవర్(కన్‌స్ట్రక్షన్స్), ఉపేందర్(ఎమ్మార్టీఈ) ఏడీఈలు రేగుంట స్వామి, రాచకొండ వెంకటేశ్వర్లు, మల్లేశం, విజిలెన్స్ ఎస్సై లతీఫ్, ఏఈలు మంచాల శ్రీనివాస్, అన్నం రమేష్, నూక రాజశేఖర్, గోనె మోహన్‌రెడ్డి, ఎస్.రాజన్న, బి.తిరుపతి, డి.కుమారస్వామి, పి.ఎ.వి.వేణుగోపాల్, ఎం.ప్రభాకర్, ఎస్.భాస్కర్, ఎస్‌కే.ఖలీం, మహేందర్‌రెడ్డి, ఏఏఓ నరేందర్‌రావు, సబ్ ఇంజినీర్ వి.జయకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ వి.శంకర్, 1104, 327 యూనియన్ నాయకులు కొండయ్య, బొమ్మ సత్తిరెడ్డి, రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాడ్మింటన్‌లో కరీంనగర్ జట్టు విజేతగా నిలవగా.. రెండు, మూడు స్థానాల్లో ఖమ్మం, నల్గొండ జిల్లాలు నిలిచాయి. ఓపెన్ సింగిల్స్‌లో కె.ప్రవీణ్‌కుమార్ (రంగారెడ్డి జిల్లా), డబుల్స్‌లో రవికుమార్, రాము(మెట్రోజోన్), చదరంగంలో హైదరాబాద్ మొదటిస్థానం, రంగారెడ్డి రెండువ స్థానం కైవసం చేసుకున్నాయి.

## వ్యవసాయానికి 24గంటల విద్యుత్తు సరఫరా

### కొత్తగూడెం ట్రాన్స్‌కో డీఈ మల్లికార్జున్

ఇల్లెందు : జిల్లాలో కొత్తగూడెం డివిజన్‌లోని 27సబ్‌స్టేషన్ల పరిధిలో ప్రయోగాత్మకంగా వ్యవసాయానికి రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా ఇస్తున్నామని కొత్తగూడెం డివిజన్ ట్రాన్స్‌కో డీఈ(ఆపరేషన్స్) మల్లికార్జున్ తెలిపారు. స్థానిక విద్యుత్తుశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. రైతాంగం విద్యుత్తు, నీటిని ఆదా చేసుకోవాలని సూచించారు. రైతులు మోటార్లకు ఆటోమెటిక్ స్టాటర్‌లు తొలగించాలనీ, విద్యుత్తు ఆదా కోసం కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ స్టార్టర్‌లు, నాణ్యత గల మోటార్లు, విద్యుత్తు తీగలు, సర్వీసు తీగలు వినియోగించాలని సూచించారు. ప్రమాదాలు, అంతరాయం లేని మెరుగైన విద్యుత్తు సరఫరాకు సహకరించాలన్నారు. జిల్లాలో 21వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయనీ, 3.60లక్షల సాధారణ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకు వ్యవసాయానికి 9 గంటలు వచ్చిన విద్యుత్తును ప్రయోగాత్మకంగా 24గంటలు ఇస్తున్నామనీ, మార్చి నుంచి నిరంతరం వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ఇల్లెందు డివిజన్లో ఇల్లెందు పట్టణంతోపాటు మాణిక్యారం, లచ్చగూడెం, మామకన్ను ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్లు, అధిక సామర్థ్యం గల పవర్ నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్చిలోపు ఈ పనులను పూర్తి చేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తామన్నారు. జిల్లాలోని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో వీధి దీపాలకు ప్రత్యేక సర్వీసు లైను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మండలంలోని సత్యనారాయణపురం పరిధిలోని 57 ఫీడర్ల అన్ని రకాల మరమ్మతులు చేపడుతున్నామనీ, సబ్‌డివిజన్‌లోని ఏఈలు, సిబ్బంది ఈ పనుల్లో నిమగ్నమయ్యారని తెలిపారు. ఈ పనులను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. 11 కేవీ లైను 8 కిమీ, 33 కేవీ లైను 11 కిమీ, ఎల్‌టీ లైను ఆర కిలో మీటర్లు కొత్త లైన్లు వేస్తున్నామని వివరించారు. నాణ్యమైన, మెరుగైన విద్యుత్తు సరఫరానే లక్ష్యంగా పాత విద్యుత్తు లైన్లు తొలగించి కొత్త లైన్లు వేస్తున్నామనీ, అంతరాయం, లోవోల్టేజీ లేని విద్యుత్తు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏడీఈ పురుషోత్తం, ఏఈలు సతీశ్, రాము పాల్గొన్నారు.

# ముఖవర్చస్సుకు క్యారెట్



మ హి ళ ల క ం

అంద మైన మోముంటే అందరూ చాలా బాగుందంటారు. దీనికి రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. కాని ఇంట్లో దొరికే వస్తువులతో ప్రయోగాలు చేసుకోవచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

దీనికి చేయవలసిందల్లా ఒక్కటే... బంగారం లాంటి మేనిమి ఛాయ బంగారంలా మెరవాలన్నా, కంటి ఆరోగ్యం కోసం విటమిన్ ఏ పుష్కలంగా ఉండే క్యారెట్టును వాడాలంటున్నారు. బ్యుటీషియన్స్. ముందుగా ఒక క్యారెట్‌ను తురుముకోవాలి.

అందులో ఒక చెంచా పాలను అందులో కలుపుకొని కాసింత నీటిలో ఉడకబెట్టాలి. చల్లారిన తర్వాత పాలనుకలుపుకుని ముఖానికి, శరీరానికి పట్టిం చండి.

అరగంట అయిన తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరచండి. దీంతో మీ చర్మం కాంతి వంతంగా మారడమే కాకుండా మృదువుగా తయార వుతుంది. ఏదైన వాడే ముందు వాటికి తగిన జాగ్రత్తలు పాటించడం చాలా మంచిది. ఎందుకంటే ప్రస్తుత రోజుల్లో స్కిన్ సమస్యలు దృష్టిలో ఉంచుకుని వాటిని వాడటం మరి మంచిది. అందం గురించి జాగ్రత్తలు తీసుకునే మందు ఆరోగ్యం గురించి జాగ్రత్తలు పాటించడం ఇంకా మంచిది.

# కూర్చోవడం ఎలా?

మనం కూర్చుంటున్న విధానాల గురించి ముందు పరిశీలిద్దాం. మన చుట్టూ కొన్ని వందల సంవ త్సరాల నుంచి రకరకాల కుర్చీలువస్తున్నాయి. కానీ అన్ని కుర్చీల్లోనూ కూర్చోవటం ఎంతవరకు మంచిది? చాలామంది రోజులో గంటల కొద్ది సమయాన్ని కూర్చో వడానికే కేటాయిస్తారు. అది పనిప్రదేశంలో కావచ్చు, ఇంటిదగ్గర కావచ్చు. వాహనంమీద కావచ్చు - ఎక్క డైనా సరిగ్గా కూర్చోకపోతే వెన్ను మీద అదనపు భారం పడుతుంది. దాంతో వెన్నునొప్పి వచ్చి మనల్ని బాధ పెడుతుంది.

గుంటలా ఉండి వెనుక కొంతవరకు అను కోవడానికి ఉపయోగించే కుర్చీలు మనకి సౌకర్యంగా అనిపించవచ్చు. కానీ వాటివల్ల కూర్చున్నప్రదేశంలో ఇబ్బంది లేకపోయినా వెన్నుమీద ఒత్తిడి పడవచ్చు. మెడవరకు కుర్చీలో తిన్నగా ఆనుకోవడానికుంటే వెన్ను అంతగా ఇబ్బంది పడకపోవచ్చు. ముందుకి ఒంగి కూర్చోవటం వల్ల కడుపు ప్రాంతంలో ఒత్తిడి కలుగవచ్చు. ఇక్కడ కనిపిస్తున్న బొమ్మని చూడండి ఆభంగిమ గురించి తెలుసుకోండి. - మొదటిది నడుం మీద ఒత్తిడి పడుతుంటుంది. వెన్నుమీద, ప్రేగుల మీద, కడుపుమీద, మూత్రపిండాల మీద, ఎడ్రిన ల్గ్లాండ్స్ మీద, ఉదరవితానం మీద, ఛాతిమీద, మెడ, గొంతుల మీద కూడా ఒత్తిడి పడవచ్చు. దంతాల మీద కూడా ఒత్తిడి పడవచ్చు. దానిని నివారించడం అవసరం.

పొట్టకి, తొడకి మధ్య కనీసం 135 డిగ్రీలు ఉండాలి. అలాగే తొడభాగం అంతటికి, కింద పూర్తి ఆధారం ఉండాలి. రెండు పాదాసలూ నేలకు ఆనాలి. నడుంకి కూడా ఆధారం ఉండాలి. ఇలాంటి కూర్చోవడానికి వీలున్న కుర్చీలు మంచిది. ఎదురుగా కంప్యూటర్ గాని, టీవిగాని ఉంటే కళ్ళస్థాయి కంప్యూట్ లేక టీవి పై స్థాయికి సమంగా ఉండాలి. కాళ్ళని క్రాస్‌చేసి కూర్చోవడం, అలాగే చతికిల బడి కూర్చోవడం మంచిది కాదు. కూర్చున్నప్పుడు తొడకంటే మోకాలు పైకి ఉండకూడదు. ఇందాక చెప్పినట్లు 135 డిగ్రీలు ఉండేట్లు తప్పక చూసుకోవాలి. ఇలా ఇంటిదగ్గరె%నా, కార్యాలయాలలో అయినా మంచిది. కారులో కూర్చు న్నప్పుడు కూడా ఈ పద్ధతినే అవలంభించాలి.

ఇంట్లో కొంతమంది పొడుగాటి వాళ్ళు ఉండొచ్చు, కొంతమంది పొట్టివాళ్ళు ఉండవచ్చు. కానీ కుర్చీలు కొనేటప్పుడు పొట్టివాళ్ళను బేస్ చేసుకొని కొంటే మంచిది.

ఖచ్చితంగా చూడాలి అంటే ఎవ్వరి ఎత్తుకు తగ్గట్లు వారికి కుర్చీలు ఉండటం మంచిది. ఇళ్ళల్లో అందరికీ అది వీలు కాదు కాబట్టి తక్కువ ఎత్తున్న వాళ్ళని ఆసరగా చేసుకొని కుర్చీలు కొనుక్కోవటం మంచిది. కుర్చీల గురించే కాకుండా మనందరం తీసుకోవాల్సిన మరో జాగ్రత్త ఉంది. అదేంటంటే ఇంటి దగ్గర కావచ్చు, కార్యాలయాల్లో కావచ్చు, బండిమీద కావచ్చు మరెక్కడైనా కావచ్చు అలాగే కూర్చొని ఉండకుండా కనీసం గంటకు ఒకసారి లేచి ఒక అయిదు నిమిషాల పాటు ఆప్రాంతంలోనే కొద్దిగా నడవటం, శరీరాన్ని సాగదీసుకోవడం మంచిది.




# అధిక స్వేచ్ఛను పిల్లలకు ఇవ్వకూడదు



ఎంతో మంది పిల్లలు తల్లిదండ్రుల దగ్గర ఎక్కువగా గారాబంగా ఉండి కొన్ని విషయాలలో చేయారాని విషయాలు చేస్తుంటారు. తల్లితండ్రులనుంచి చాలా గారాబం పొందే పిల్లలకు ఏ నియమాలు కాని, నిరాశ కాని, వస్త్రధారణ నియమనిబంధనలు కాని మర్యాద కాని ఉండవని మీరు అనుకుంటారు. నిజమే, కాని వారు ఒక్కరే కాదు. మీ అలవాట్లలో కొన్నిటి మూలంగా మీరు గారాబం చూపించే తల్లితండ్రుల కేటగిరి క్రిందకు వస్తారు అంటే మీరు ఆశ్చర్యపోతారు, నిపుణుల ప్రకారం కూడా, మీరు మీ పిల్లల పట్ల చేస్తున్నది సరిఅయినదిగా భావిస్తుంటారని తెలుస్తున్నది.

చాలామంది తల్లితండ్రులు వారివారి పాత్రను తప్పుగా అర్థం చేసుకుంటున్నారు అని పేరెంటింగ్ ఎక్సుర్ట్ లియోనార్డ్ సాక్స్, చెస్టర్ దేశం లోని ఫామిలి డాక్టర్, గర్ల్స ఆన్ ది ఎడ్జ్ అండ్ బాయ్స్ అద్రిఫ్ట్' రచయిత చెపుతున్నారు. తమ పిల్లలని టాప్ కాలేజ్‌లో సీట్ సంపాయించటం వాళ్ల నిరాశకు గురి కాకుండా ఉండేందుకు మాత్రమే వారి పాత్ర ఉంటుందని చాలామంది తల్లితండ్రుల అభిప్రాయం. క్లిష్ట పరిస్థితులలో రక్షణ వలయంలాగా తల్లితండ్రులు ఉండాలి కాని పిల్లలని కూడా వాటి యొక్క పరిణామాలను తెలుసుకోగలిగే అవకా శాన్ని,తెలివిని పెంపొందించుకోని వ్వాలి. ఇక్కడ సాధారణంగా తల్లిదండ్రులు ఎందుకు, ఎలా పిల్లలని గారాబం చేస్తారో 5 పాయింట్లలో చెపుతున్నాం.

1. వివాదానికి దూరంగా ఉండటం చాలామంది తల్లితం డ్రులు పిల్లలతో వాదనలు పెంచుకోవటం కన్నా వారి కోరికలని తీర్చటం సులభం అనుకుంటారు, ఫలి తంగా పిల్లలు తల్లి తండ్రులను అలుసుగా తీసుకుంటు న్నారు. ఈ విషయం చాలామంది తల్లితండ్రులలో చూస్తున్నాము. వారు పిల్లల పట్ల కతినంగా ఉండటానికి ఇష్టపడరు.

2. స్కూల్ పని ఒక వంక స్కూల్ హోం వర్క్ సాకుతో చాలా మంది పిల్లలు ఇంట్లో వారి బాధ్యతలనుండి తప్పించుకుం టున్నారు ఎందుకంటే తల్లితండ్రులు చదువుకి సంబంధిం చిన విషయాలపట్ల చాలా శ్రద్ధ చూపిస్తారు. 3. పిల్లలని తమ స్నేహితులలాగా చూడటం కొంతమంది తల్లి తండ్రులు తమ పిల్లలని, అధికారికంగా కాకుండా స్నేహి తులలాగా ఉండాలన్న ప్రయత్నంలో చాలా గారాబం చేస్తారు. 4. నిత్యకృత్యాలు లేదా పరిమితులు లేవు చాలామంది తల్లితండ్రులకు పిల్లలని పెంచటంలో ప్రణాళిక లేకపోవ టం ఒక లోపంగా ఉంటున్నది.

దీనితో, వారి సంసారం లోనే క్రమశిక్షణ లేకపోవటం వలన పిల్లలు కూడా క్రమశిక్ష ణారాహిత్యంగా తయారవుతున్నారు. 5. టెక్నాలజీ పేరుతొ పిల్లలకి బహుమతులు ఈ రోజుల్లో చిన్నవాళ్లకి చిన్న వయస్సున్న పిల్లలకి కూడా మొబైల్ ఫోన్ ఉంటున్నది ఎందుకంటే వారి తల్లితండ్రులను అడిగి, అలిగి మరీ తీసుకుంటున్నారు. కాని ఇది మంచిది కాదు.

# యోగాతో అనునిత్యం ఆరోగ్యం



తరుచుగా అనారోగ్యాలకు గురయ్యే మహిళలు నిత్యం యోగా చేయడం మూలంగా అరోగ్యం కుదుటపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ రకాల యోగాసనాల మూలంగా శరీరం, వమనసు రెండు కూడా ప్రశాంతంగా ఉంటాయని వారంటున్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతోగానో ఉపయోగపడుతుందని, మహిళలు ఇంటి పట్టునే ఉండి ప్రతిరోజు ఈ యోగాను చేయడం మూలంగా అన్ని రకాల సమస్యలు పరిష్కారమవుతాయని వారంటున్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం గురించి ఈ వారం తెలుసుకుందాం.

ప్రాణం + ఆయామం = ప్రాణాయమం. ప్రాణమంటే జీవన శక్తి. ఆయామం అంటే విస్తరింపచేయుట లేక నియంత్రించి ఉంచుట అని అర్థం. పతంజలి మహర్షి ప్రసాదించిన యోగ సూత్ర ప్రకారం శ్వాస, ప్రశ్వాసల్ని నియంత్రించి ఉంచడమే ప్రాణాయామం అని నిర్ధారించడం జరిగింది. లోనికి పీల్చే గాలిని శ్వాస అని, బయటికి వదిలే గాలిని ప్రశ్వాస అని అంటారు. శ్వాస ప్రశ్వాసల్ని నియంత్రించడం, క్రమబద్ధం చేయడం ద్వారా అంతర్గత సూక్ష్మప్రాణాన్ని కూడా అదుపులో ఉంచవచ్చు.

**నియమబద్ధంగా**

నాడీమండలం, రక్త ప్రసార ధమనులు, జీర్ణకోశం, మూత్రకోశం మొదలుగా గల వాటన్నిటి యందు ప్రాణం సంచరిస్తూ ఉంటుంది. ప్రాణాయామం వల్ల వాటన్నింటికి శక్తి, రక్షణ కల్పిస్తాయి. కనుకనే ప్రాణాయామేన యుక్తేన సర్వరోగ క్షయ భవేత్'' అంటే ప్రాణాయామం నియమబద్ధంగా ఆచరిస్తే సర్వరోగాలు హరించిపోతాయి అను సూత్రం ప్రచలితం అయింది. ప్రాణానికి ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానమను 5 రూపాలు ఉన్నాయి. ప్రాణానికి స్థానం హృద యం. అపానానికి స్థానం గుదం. సమానానికి స్థానం నాభి. ఉదనానికి స్థానం కంఠం. వ్యానానికి స్థానం శరీరమంతా. శ్వాసక్రియకు ప్రాణం, విసర్జన క్రియకు అపానం, పాచన క్రియకు సమానం, కంఠశక్తికి ఉదానం, రక్తప్రసార క్రియకు వ్యానం తోడ్పడుతాయి.

**రేచకం-పూరకం**

శ్వాసను బయటకు వదిలే క్రియను రేచకం అని, లోపలకి పీల్చే క్రియను పూరకం అని, లోపల గాలిని ఉంచడాన్ని అంతర్ పూరకం అని, తిరిగి బయ టకి వదిలి ఆపి ఉంచడాన్ని బాహ్యాకుంభకం అని అంటారు. ఈ క్రియలు ప్రాణాయామానికి సాధనాలు. మెడికల్ సైన్స్ ప్రకారం రెండు ముక్కు రంధ్రాల ప్రయోజనం ఒక్కటే. కాని యోగులు ఈ రెండింటికి మధ్య గల భేదం గ్రహించారు. వారి పరిశోధన ప్రకారం కుడి ముక్కు రంధ్రాన్నుంచి నడిచే గాలి కొద్దిగా ఉష్ణం కలిగిస్తుంది. అందువల్ల దీన్ని వారు సూర్య నాడి లేక సూర్య స్వరం అని అన్నారు. అట్లే ఎడమ ముక్కు రంధ్రం ప్రభావం వల్ల చల్లని దనం అందువల్ల దాన్ని చంద్రనాడి లేక చంద్రస్వరం అని అన్నారు. ఈ రెండిటికి మధ్య సమన్వయం సాదించుటకు యోగ శాస్త్రంలో ప్రాధాన్యం ఇవ్వబడింది. హ అను అక్షరం చంద్రుడికి, ట అను అక్షరం సూర్యు డికి గుర్తుగా నిర్ధారించారు. అందువల్ల హఠ యోగం వెలువడింది. హఠ యోగ మంటే చంద్ర సూర్య నాడులకు సంబంధించిన విజ్ఞానం అన్నమాట. హఠం అనగాబలవంతం అనికాదు. ప్రాణాయామ విజ్ఞానమంతా చంద్ర, సూర్య స్వరాలకు సంబంధించినదే.

ప్రాణాయామం వల్ల కలిగే ప్రయోజనాలు...

1. ఊపిరితిత్తులు బాగా పనిచేస్తాయి.
2. శరీరానికి ప్రాణవాయువు బాగా లభిస్తుంది.
3 . రక్త శుద్ధి జరిగి అందలి చెడు అంతా బయటికి వెళ్లిపోతుంది.
4 . గుండెకు సత్తువ లభిస్తుంది.
5 . మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
6 . ప్రేగులు, నరాలు, నాడులు శుభ్ర పడతాయి.
8 . శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
9 . ఆయుష్షు పెరుగుతుంది. ఇది అన్నిటికంటే మించిన విశేషం.

తీసుకోవలసిన జాగ్రత్తలు

- మైదానంలోగాని, తోటలోగాని, తలుపులు తెరచియున్న గదిలోగాని, కంబళీ లేక బట్ట లేక ఏదేనీ ఆసనం మీద కూర్చొని ప్రాణాయామం చేయాలి.
- గాలి విపరీతంగా వీస్తూ ఉంటే ఆ గాలి మధ్య ప్రాణాయామం చేయకూడదు.
- మురికిగా ఉన్న చోట, దుర్వాసన వస్తున్న చోట, పొగ వస్తున్న చోట ప్రాణాయా మం చేయకూడదు.
- సిగరెట్టు, బీడి, చుట్టపొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.
- పొట్ట నిండుగా ఉన్నపుడు ప్రాణాయామం చేయకూడదు.
- ప్రాణాయామం చేసే ముందు, చేసిన తరువాత కూడా ఇతర యోగాసనాలు వేయవచ్చు. అయితే చివర శవాసనం వేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి.

# కేన్సర్‌ను జయిద్దాం!

కేన్సర్‌పై అవగాహన పెంచి, ఆ మహమ్మారిని నియంత్రించి, సత్వర చికిత్స తీసుకునేందుకు యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ కేన్సర్ కంట్రోల్ (యూఐసీసీ) ఒక రోజును కేటాయించింది. అదే.. అంతర్జాతీయ కేన్సర్ దినం.. ఫిబ్రవరి 4!! 2020 నాటికల్లా.. కేన్సర్ కేసులను, మరణాలను గణనీయంగా తగ్గించడమే ఈ రోజు ముఖ్యోద్దేశం. కేన్సర్.. ఒకప్పుడు అరుదుగా ఎక్కడో ఎవరికో వచ్చేది! కానీ ఇప్పుడు ఏ కేన్సర్ ఆస్పత్రిలో చూసినా రోగులు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు! మారుతున్న జీవనశైలి.. పొగాకు వినియోగం.. అసహజ శృంగారం.. ప్లాస్టిక్ వినియోగం.. కారణాలేవైనాగానీ, కేన్సర్ కేసుల సంఖ్య ఏటికేడాదీ ఆందోళనకరస్థాయిలో పెరుగుతోంది. ఈ దేశం ఆ దేశం అనే తేడా లేదు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉంది. గణాంకాలే ఇందుకు రుజువు. 2013లో సగటున ప్రతి పదిలక్షల మందిలో 700 మంది కేన్సర్ బారిన పడగా.. 2015నాటికి ఈ సంఖ్య సగటున 1000కి చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారమే.. 2015లో ఒక్క భారతలోనే 7 లక్షల మంది కేన్సర్‌కు బలయ్యారు. వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించినా.. కేన్సర్ మరణాల ఉద్ధృతిని ఆపలేకపోతుండటం విషాదం. కేన్సర్‌ను ఎదుర్కోవడంలో ఇన్నాళ్లుగా అనుసరిస్తున్న వైఖరే ఇందుకు కారణమని కొందరు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేన్సర్ వచ్చాక దాన్ని నయం చేయడంపై దృష్టి పెట్టడం వల్ల ఉపయోగం ఉండదని.. దాని వల్ల మరణాల రేటు తగ్గదని, చికిత్స కన్నా కేన్సర్ రాకుండా నివారించే పద్ధతులను లేదా తొలిదశల్లోనే గుర్తించి, సమర్థమైన చికిత్సనందించే విధానాన్ని అనుసరించడమే మేలని వారు సూచిస్తున్నారు. తొలిదశల్లోనే కేన్సర్‌ను గుర్తించేందుకు మారుమూల పల్లెల్లో సైతం కేన్సర్ స్క్రీనింగ్ పద్ధతులను.. అది కూడా తక్కువ ధరల్లో అందరికీ అందుబాటులోకి తేవాలని, ఆ పరీక్షలను అందరూ ఎప్పటికప్పుడు చేయించుకునేలా చూడాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కేన్సర్ నివారణకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో సంయుక్తంగా కృషి చేస్తే మంచిదని సలహా ఇస్తున్నారు. ఈమేరకు.. కేన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించి, చికిత్స చేయించడానికి కేంద్రం వచ్చే ఐదేళ్ల కాలానికిగాను రూ.15,855 కోట్లు కేటాయించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంది. ప్రాథమిక స్థాయి కేన్సర్ కేర్‌కు సంబంధించి ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు క్రాస్ సబ్సిడీ మోడళ్లను పరిశీలిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా కేన్సర్ నివారణపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇక.. ఈ కేన్సర్ స్క్రీనింగ్ వ్యవస్థలను ప్రజలు వినియోగించుకొనేలా చేయడం కూడా సవాల్‌తో కూడుకున్న పనే. ఉదాహరణకు రొమ్ము కేన్సర్‌నే తీసుకుంటే.. భారతలో దీని బారిన పడుతున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఒక్క 2013లోనే 47,587 మంది ఈ కేన్సర్ బారిన పడి మరణించారు. నిజానికి రొమ్ము కేన్సర్ స్టేజ్ జీరో నుంచి ప్రాణాంతస్థాయికి చేరుకోవడానికి 8 నుంచి 10 సంవత్సరాలు పడుతుంది. ముందే గుర్తిస్తే ప్రాణాపాయమే ఉండదు. శస్త్రచికిత్స అవసరమూ ఉండదు. కానీ, చాలామంది మహిళలు స్క్రీనింగ్‌కు రావడానికి ఇష్టపడరు. తొలిదశల్లోనే గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదనే విషయాన్ని వారికి బాగా తెలిసేలా చెప్పగలిగితేనే ఫలితం ఉంటుంది. పైగా.. కుటుంబంలో ఎవరైనా కేన్సర్ బారిన పడితే ఆర్థికభారం కూడా భరించలేని స్థాయిలో ఉంటుంది. సగటు మధ్యతరగతి భారతీయ కుటుంబాల వార్షికాదాయం కన్నా 20 రెట్ల దాకా కేన్సర్ చికిత్సకు ఖర్చవుతుంది. అదే తొలిదశల్లోనే గుర్తిస్తే ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉంది. అందుకే చాలా పాశ్చాత్యదేశాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నాయి. మనదేశంలోనూ ప్రభుత్వాలు ఈ రెండిటిపైనా (స్క్రీనింగ్, ప్రజలు స్క్రీనింగ్ కేంద్రాలకు వచ్చేలా చేయడం) దృష్టి సారిస్తే కేన్సర్‌ను చాలా వరకూ జయించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు.

**భారతలో ప్రతియేటా 3.5 లక్షల కేన్సర్ మరణాలు**

భారతలో గుండె సంబంధిత వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాల తర్వాత రెండో స్థానం కేన్సర్ మరణాలదేనట! ప్రతియేటా మనదేశంలో మూడున్నర లక్షల మంది కేన్సర్‌తో మరణిస్తున్నారని ఇండియన్ సొసైటీ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్‌సీఆర్) వెల్లడించింది. 2015కు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదికను ఉటంకిస్తూ.. దేశంలో ప్రతి ఏడాది ఏడు లక్షల కొత్త కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని పేర్కొంది. కేన్సర్ ద్వారా మరణాలు రానున్న 10-15 ఏళ్లలో మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

**వీటితో తస్మాత్ జాగ్రత్త**

ఊబకాయ బాధితులు, మద్యపానం, ధూమపానం చేసేవారు, రసాయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారు కేన్సర్ బారిన పడే ప్రమాదం ఎక్కువని వైద్యనిపుణులు చెబుతున్నారు. వారి ప్రకారం..

అధిక బరువుతో బాధపడేవారిలో పేగు, క్లోమ కేన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువ.

మద్యపానం చేసేవారికి నోటి, గొంతు కేన్సర్లు వచ్చే ముప్పు అధికం.

ధూమపానం చేసేవారికి నోటి, గొంతు కేన్సర్లతోపాటు ఊపిరితిత్తుల కేన్సర్, మరిన్ని రకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. రసాయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారికి ప్రధానంగా మూత్రాశయ కేన్సర్, ఇతర కేన్సర్లు వచ్చే ముప్పు ఎక్కువ.

## చిత్రభాను

# పద్మావతి వివాదాల ప్రయాణం







**బాలీవుడ్ పరిశ్రమలో పద్మావతి చిత్ర వివాదం దుమారాన్ని లేపుతున్నది. చరిత్రను వక్రీకరిస్తూ తమ ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఈ చిత్రాన్ని రూపొందించారని రాజస్థాన్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన క్షత్రియ, రాజ్‌పుత్ సంఘాలు ఆందోళన బాట పట్టాయి. డిసెంబర్ 1న విడుదల కానున్న ఈ చిత్రాన్ని అడ్డుకొని తీరుతామని సవాలు విసురుతున్నాయి. ఈ వివాదానికి రాజకీయ జోక్యం తోడవడంతో భవిష్యత్తు పరిణామాలు ఎలా వుంటాయోనని ట్రేడ్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. చారిత్రక చిత్రాల్ని ప్రేక్షక జనరంజకంగా తెరకెక్కించడంలో సిద్ధహస్తుడైన సంజయ్‌లీలాభన్సాలీ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో దీపికాపదుకునే, రణవీర్‌సింగ్, షాహిద్‌కపూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన పద్మావతి చిత్ర వివాదం గురించిన ప్రత్యేక కథనమిది..**

ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు గత ఏడాది జూలైలో ఆరంభమయ్యాయి. వయాకామ్ 18 మోషన్ పిక్చర్స్‌తో కలిసి సంజయ్‌లీలా భన్సాలీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు 200కోట్ల బడ్జెట్‌ను వెచ్చిస్తున్నారు. పద్మావతిగా టైటిల్ రోల్‌ను దీపికాపదుకునే పోషిస్తున్నది. ఈ చిత్రంలో ఢిల్లీసుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ పాత్రలో రణవీర్‌సింగ్, పద్మావతి భర్త రావల్రతన్‌సింగ్‌గా షాహిద్‌కపూర్ నటిస్తున్నారు. 13-14శతాబ్దానికి చెందిన చారిత్రక కథాంశంతో బాలీవుడ్ చరిత్రలోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం కావడంతో నిర్మాణం నుంచే పద్మావతి అందరిలో ఆసక్తిని పెంచింది.

**ఎవరీ రాణి పద్మిని? అసలు చరిత్రేమిటి?**

1540లో సూఫీ కవి మాలిక్ మహ్మద్ అవధి భాషలో రాసిన పద్మావత్ అనే పద్యం ప్రేరణతో దర్శకుడు సంజయ్‌లీలాభన్సాలీ ఈ చిత్ర నిర్మాణానికి పూనుకున్నారని తెలిసింది. రాణి పద్మిని దక్షిణ మధ్య రాజస్థాన్ చిత్తోర్‌ఘడ్‌కు చెందిన రాజ్‌పుత్ మహారాణి. ఆమె భర్త రావల్రతన్‌సింగ్. 1303లో అప్పటి ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ చిత్తోర్‌ఘడ్ కోటపై దండెత్తుతాడు. రాణి పద్మావతి అదుతే సౌందర్యం గురించి తెలుసుకొని మోహవివశుడై అల్లావుద్దీన్ ఖిల్జీ చిత్తోర్‌ఘడ్ కోటపై దండయాత్ర చేశారని పద్మావత్ పద్యంలో ఉటంకించారు. అల్లావుద్దీన్ ఖిల్జీ దండయాత్రను తిప్పికొట్టడానికి తుది వరకు పోరాడిన రాణి పద్మావతి బలమైన ఢిల్లీసుల్తాన్ సేనలను ఎదిరించలేక అస్త్రసన్యాసం చేస్తుంది. అల్లావుద్దీన్ ఖిల్జీకి చిక్కకుండా తన సహచర మహిళలందరితో కలిసి ఆత్మార్పణ చేసుకుందనేది పద్మావత్ పద్య సారాంశం. ఈ చారిత్రక పద్యం ఆధారంగా పద్మావతి చిత్ర స్క్రిప్ట్‌ను తయారుచేసుకున్నారని చెబుతున్నారు. అయితే 1966లో వచ్చిన అమ్రపాలి చిత్రం స్పూర్తితో పద్మావతి చిత్రానికి సంకల్పించానని సంజయ్‌లీలాభన్సాలీ తెలిపారు.

**రాణి పద్మిని చరిత్రపై భిన్న కథనాలు..**

రాణి పద్మిని నిజ వృత్తాంతంపై చరిత్రలో భిన్న కథనాలు ప్రాచుర్యంలో వున్నాయి. ఆమె సింఘాల్ (ఇప్పటి శ్రీలంక) రాజ్యానికి చెందిన వనిత అని, అపురూప సౌందర్యవతి అని చరిత్ర చెబుతున్నది. ఓ పావురం వల్ల పద్మావతి అందచందాలను తెలుసుకున్న చిత్తోర్‌ఘడ్ మహారాజు రావల్రతన్‌సింగ్ సింఘాల్ దేశానికి వెళ్లి ఆమెను స్వయంవరంలో గెలుచుకున్నాడనేది ఓ చారిత్రక కథనం. రాణి పద్మావతి, అల్లావుద్దీన్ ఖిల్జీకి సంబంధం గురించిన ప్రామాణికమైన సమాచారమేది చరిత్రలో లేదు. అల్లావుద్దీన్ ఖిల్జీ చిత్తోర్‌ఘడ్ కోటను 1303లో ఆక్రమించుకున్నట్లుగా చరిత్ర చెబుతున్నది. అయితే సూఫీ కవి మాలిక్ మహ్మద్ పద్యంలో 14వ శతాబ్దంలో చిత్తోర్‌ఘడ్‌పై దండయాత్ర జరిగినట్లుగా పేర్కొనడం జరిగింది. దీంతో మాలిక్ మహ్మద్ కేవలం ఊహాజనితంగా పద్మావతి అందచందాలను అభివరి?స్తూ పద్యాన్ని లిఖించాడని, ఆయన వర?నలకు చారిత్రక ఆధారాలు లేవని చెబుతారు. మరికొందరు చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం తన సామ్రాజ్య విస్తరణలో భాగంగానే అల్లావుద్దీన్ ఖిల్జీ చిత్తోర్‌ఘడ్ కోటపై దండయ్రాత చేశారని, రాణిపద్మావతిపై వ్యామోహంతో కాదని అంటారు. అసలు రాణి పద్మావతి చరిత్రకు సంబంధించిన ప్రామాణికమైన సమాచారమేది లేదని, ఇప్పటివరకు కల్పితగాథలే ప్రచారంలో వున్నాయని నవీన చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. అయితే రాజపుత్రులు మాత్రం ధైర్యసాహసాలకు, స్వాభిమానానికి ప్రతీకగా రాణిపద్మావతిని అభివరి?స్తారు.

**వివాదం మొదలైందిలా...**

ఈ సినిమాలో చరిత్రను వక్రీకరించి రాణి పద్మావతి-అల్లావుద్దీన్‌ఖిల్జీ మధ్య ప్రణయ సన్నివేశాల్ని సృష్టించారని రాజ్‌పుత్ సంఘాల ప్రధాన ఆరోపణ. ఈ ఏడాది జనవరిలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో జైఘడ్ కోటలో పద్మావతి చిత్రీకరణను రాజ్‌పుత్ కమ్యూనిటీకి చెందిన కర్ణిసేన సభ్యులు అడ్డుకున్నారు. సినిమాకు సంబంధించిన విలువైన సెట్ ప్రాపర్టీస్‌ను ధ్వంసం చేశారు. దర్శకుడు సంజయ్‌లీలాభన్సాలీపై భౌతికంగా దాడిచేశారు. దీంతో ఈ సినిమా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనతో దాదాపు నెలరోజుల పాటు చిత్రీకరణను నిలిపివేశారు. మరలా ఈ ఏడాది మార్చిలో కోల్హాపూర్‌లో చిత్రీకరణను రాజ్‌పుత్ సంఘాలు అడ్డుకున్నాయి. పెట్రోల్‌బాంబులు, కర్రలతో దాడి చేసి భయానక వాతావరణాన్ని సృష్టించాయి. ఆ సమయంలో అక్కడ షూటింగ్ కోసం తీసుకొచ్చిన కొన్ని జంతువులు కూడా గాయపడ్డాయి. అక్కడి సెట్‌లో రాణిపద్మావతి-అల్లావుద్దీన్‌ఖిల్జీ మధ్య రొమాంటిక్ సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారన్న నెపంతో కోల్హాపూర్ దాడి జరిగినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. సెప్టెంబర్‌లో విడుదల చేసిన దీపికాపదుకునే ఫస్ట్‌లుక్ పోస్టర్స్‌ను జైపూర్‌లో కర్ణిసేన సభ్యులు దహనం చేశారు. రాజ్‌పుత్ సంఘాలు, చరిత్రకారుల సమక్షంలో సినిమాను ప్రదర్శించి వారి ఆమోదంతో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవలే సూరత్‌కి చెందిన చిత్రకారుడు కరణ్ కేఎస్ వేసిన రాణి పద్మావతి రంగోలిని కొందరు ధ్వంసం చేశారు. ఈ విషయం కేంద్రమంత్రి స్మృతిఇరానీ వరకు చేరడంతో ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలా నిర్మాణం నుంచి వరుస దాడులు, బెదిరింపులతో పద్మావతి చిత్రీకరణ వివాదాలమయంగా సాగిపోతున్నది.

**పద్మావతికి రాజకీయరంగు..**

తమ సమ్మతితోనే పద్మావతి చిత్రాన్ని విడుదల చేయాలని లేని పక్షంలో థియేటర్లను సైతం దహనం చేస్తామని రాజ్‌పుత్ కర్ణిసేన సభ్యులు హెచ్చరించడం ఈ సినిమా వివాద తీవ్రతను తెలియజేస్తున్నది. ఈ నెల 3న చిత్తోర్‌ఘడ్ పట్టణంలో క్షత్రియ, రాజ్‌పుత్ సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ప్రజలు స్వఛరేదంగా బంద్ పాటించారు. రాజ్‌పుత్‌సేన నేషనల్ కన్వీనర్ ప్రమోద్‌రానా..పద్మావతి చిత్రాన్ని రాజ్‌పుత్ పెద్దలకు చూపించిన తర్వాతే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సినిమాలో రాజ్‌పుత్‌ల గౌరవాన్ని కించపరిచేలా దర్శకుడు సంజయ్‌లీలాభన్సాలీ సన్నివేశాల్ని అల్లుకున్నారని ఆయన ఆరోపించారు.


రాణిపద్మావతి-అల్లావుద్దీన్‌ఖిల్జీల మధ్య ఒక్క రొమాంటిక్ సన్నివేశాన్ని చూపించినా తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. ఇదిలావుండగా పద్మావతి వివాదం రాజకీయరంగును పులుముకుంటున్నది. త్వరలో రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎలక్షన్ జరుగుతున్నందువల్ల చిత్ర విడుదలను నిలిపివేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నది. ఈ సందరరేగా ఎలక్షన్ కమీషన్‌తో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సంస్థకు ఓ లేఖ రాయబోతున్నామని బీజేపీ అధికార ప్రతినిధి ఐ.కె.జడేజా తెలిపారు. రాజ్‌పుత్‌లకు మద్దతుగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ముందుకొస్తున్నాయి.

# నవతరం సరదాలు



కిరణ్, హర్షద కులకరి? ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం కిస్ కిస్ బ్యాంగ్ బ్యాంగ్. కార్తిక్ మేడికొండ దర్శకుడు. సుజన్ నిర్మాత. ఈ చిత్ర టీజర్‌ను ఇటీవల హైదరాబాద్‌లో దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ టైటిల్, టీజర్ బాగుంది. సరికొత్త కథ, కథనాలతో చిత్రబృందం చేసిన ఈ ప్రయత్నం ఫలించాలి అని ఆకాక్షించారు. నవతరం మనోభావాలను ప్రతిబింబించే చిత్రమిది. ఆధునిక జీవన శైలి పేరుతో యువతరం ఎలా పెడదోవ పడుతున్నారనే అంశాన్ని వినోదాత్మకంగా చూపించాం. మూసధోరణికి భిన్నంగా సహజత్వానికి ప్రాముఖ్యతనిస్తూ తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకముంది అని నిర్మాత చెప్పారు. ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిదని, ఓ జంట ప్రేమపయనంలో ఎదురైన సంఘటనలు అలరిస్తాయని దర్శకుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో కత్తి మహేష్, రాజ్ కందుకూరి, ఆకెళ్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిఫికేషన్ కాదు మైండ్‌సెట్



ఎమ్‌సీఏ అంటే క్వాలిఫికేషన్ కాదు మైండ్‌సెట్. ఎప్పుడైనా షర్ట్ బటన్ ఊడిపోతే పిన్నీస్ పెట్టుకొని మ్యానేజ్ చేశావా..మామూలు జీన్స్‌ని బ్లేడ్‌తో కట్ చేసి టోన్ జీన్స్ అని కలర్ ఇచ్చావా..అంతేందుకు రోడ్‌పై వెళుతూ బస్‌స్టాప్‌లో ఓ అందమైన అమ్మాయిని చూసి ఇద్దరు ముగ్గురు పిల్లలతో ఓ ఫ్యామిలీ ఫొటోను ఊహించుకున్నావా..ఇవన్నీ చేసుంటే తెలిసేది ఎమ్‌సీఏ అంటే మిడిల్ క్లాస్ అబ్బాయని అంటూ మధ్య తరగతి కుర్రాళ్ల మనస్తత్వాల్ని తెరపై ఆవిష్కరించబోతున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం ఎమ్‌సీఏ. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీరామ్‌వేణు దర్శకుడు. సాయిపల్లవి కథానాయిక. శుక్రవారం చిత్రబృందం టీజర్‌ను విడుదలచేసింది. కొద్ది గంటల్లోనే టీజర్‌ను సామాజిక మాధ్యమాల్లో ఒక మిలియన్‌పైగా వీక్షించారు. టీజర్‌లో నాని తనదైన శైలి సంభాషణలు, కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. వినోదాత్మక ప్రేమకథగా దర్శకుడు శ్రీరామ్‌వేణు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సీనియర్ నటి భూమిక కీలక పాత్రలో నటించనున్నది. దేవిశ్రీప్రసాద్ బాణీలను అందిస్తున్నారు. చిత్రీకరణ తుదిదశకు చేరుకున్నట్లు సమాచారం. క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు

# 24న పెళ్లి...



సొంతం సినిమాతో దాదాపు పదిహేనేళ్ల క్రితం తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టింది నమిత. జెమిని, ఒకరాజు ఒకరాణి, బిల్లాతో పాటు పలు సినిమాల్లో గ్లామర్ తళుకులతో ఆకట్టుకుంది. పరాజయాల కారణంగా తెలుగులో వెనుకబడిపోయిన నమిత తమిళంలో అగ్రకథానాయికల్లో ఒకరిగా నిలిచింది.గ్లామర్ క్వీన్‌గా గుర్తింపును సొంతం చేసుకుంది. ప్రస్తుతం సినిమా అవకాశాలు తగ్గుముఖం పట్టడంతో ఇటీవలే తమిళ బిగ్‌బాస్ షోలో పాల్గొన్నది. తాజాగా తన చిరకాల మిత్రుడు, ప్రియుడు వీరేంద్రచౌదరిని పెళ్లిచేసుకోబోతున్నట్లు ప్రకటించింది నమిత. ఈ నెల 24న తమ వివాహం జరగనుందని వీడియో సందేశం ద్వారా ప్రకటించింది. వీరి వివాహం తిరుమలలో జరగనున్నట్లు సమాచారం. వీరేంద్ర చౌదరి కూడా నటుడే కావడం గమనార్హం. గతంలో వీరిద్దరు కలిసి ఓ తమిళ సినిమాలో నటించారు. అప్పుడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించిన్నట్లు తెలిసింది.


# నాకు నచ్చితేనే.. అంబాసిడర్‌గా ఉంటా



న్యూఢిల్లీ: తాను వాడే, తనకు నచ్చిన వాటికి మాత్రమే అంబాసిడర్‌గా ఉంటానని భారత కెప్టెన్ విరాట్ కోహ్లి మరోసారి స్పష్టం చేశాడు. కొన్ని ఉత్పత్తులను నేను వాడటం లేదు. కేవలం డబ్బులు తీసుకుంటున్నాను కాబట్టి అలాంటి వాటిని ప్రమోట్ చేస్తూ వాడమని అభిమానులకు చెప్పలేను. నేను వాడని, నాకు నమ్మకం లేని వాటికి అంబాసిడర్ గా చేయలేనుఅని కోహ్లి వ్యాఖ్యానించాడు. ఈ ఏడాది జూన్ లో పెప్సీ కూల్ డ్రింక్ బ్రాండ్ అంబాసిడర్ గా తప్పుకున్న కోహ్లి.. ఆ సంస్థతో ఉన్న ఆరేళ్ల అనుబంధానికి కోహ్లి ముగింపు ఇచ్చాడు.

ప్రధానంగా ఫిట్ నెస్‌ను కాపాడుకునే క్రమంలో సాఫ్ట్ డ్రింక్స్‌కు కోహ్లి దూరంగా ఉండాలని భావించాడు. ఆ క్రమంలోనే పెప్సీతో తనకున్న బంధానికి కోహ్లి ఫుల్ స్టాప్ పెట్టాడు. ప్రస్తుతం కోహ్లి 17 ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడు. ఇందులో ఆడి, పూమా, ఎంఆర్ఎఫ్, టిస్సోట్, బూస్ట్, కోల్గేట్, విక్స్ తదితర వాటికి కోహ్లి అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడు.

# గంభీర్ క్రికెటర్‌గానే కొనసాగుతాడు



దిల్లీ: టీమిండియా ఆటగాడు గౌతమ్ గంభీర్‌ను దిల్లీ క్రికెట్ సంఘం మేనేజింగ్ కమిటీలో ప్రభుత్వ నామినీగా క్రీడల శాఖ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు గంభీర్ ఆ బాధ్యతలు నిర్వహిస్తాడా లేదా అన్నదానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుంటే ఒక వ్యక్తి రెండు బాధ్యతలు చేపట్టకూడదన్నది లోధా కమిటీ నిబంధన. దీంతో ఇప్పుడు యాక్టివ్ క్రికెటర్‌గా ఉన్న గంభీర్.. నామినీ బాధ్యతలు నిర్వహించడం విరుద్ధం. దీనిపై డీడీసీఏ అడ్మినిస్ట్రేటర్ విక్రమ్‌జిత్ సేన్‌ను వివరణ కోరగా.. గంభీర్‌ను నామినీగా ఎంపిక చేసినట్లు ఇంకా ఏమీ ఉత్తర్వులు అందలేదు. మేనేజింగ్ కమిటీ గురించి నాకు అంతగా అవగాహన లేదు. దీనిపై వివరణ కోరుతూ క్రీడల శాఖకు లేఖ రాస్తా. గంభీర్ ఇప్పుడు క్రికెట్ ఆడుతున్నాడు కాబట్టి ఆ పదవిని చేపట్టేందుకు లోధా కమిటీ సూచనల ప్రకారం అనుమతి లభిస్తుందో లేదో చూడాలి అని సేన్ తెలిపారు. గంభీర్ ఇప్పుడే క్రికెట్ నుంచి రిటైరవ్వాలని అనుకోవట్లేదు. అతడు తన క్రికెట్ కెరీర్‌ను మరి కొన్నాళ్లు కొనసాగిస్తాడు. ఒకవేళ లోధా కమిటీ సిఫార్సుల మేరకు క్రికెటర్‌గా కొనసాగుతూ ప్రభుత్వ నామినీ పదవి చేపట్టకూడదంటే అతడు నామినీ పదవినే వదిలేస్తాడు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు అని గంభీర్ దగ్గరి స్నేహితుడు ఒకరు తెలిపాడు.

# నాటిన మొక్కలను ప్రతీఒక్కరూ సంరక్షించాలి



విజయవాడ : కొండపల్లి ఖిల్లాపై శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవ ముగింపు కార్యక్రమానికి మంత్రి దేవినేని ఉమామహేశ్వర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ ఈ ఏడాది మూడు కోట్ల మొక్కలను జరిగిందని వీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రసిద్ధిగాంచిన కొండపల్లి ఖిల్లా అటవీ ప్రాంతంలో ఆయుర్వేద మొక్కలతో పాటు కొండపల్లి బొమ్మలు తయారు వినియోగించే పునికి చెట్లు ఎక్కువగా ఉన్నాయని ఈ ప్రాంత ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యా శాఖ అధికారులపై ఉందన్నారు.

కొండపల్లి ఖిల్లా ప్రాముఖ్యత చరిత్ర అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ నెల 14వ తేదీన బాలల దినోత్స వ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొండపల్లి కోట పరిసర కొండలలో విత్తనాలు చల్లే కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈ ప్రాంత ప్రాముఖ్యత తెలిపే విధంగా శ్రీకృష్ణదేవ రాయల పట్టాభిషేకం పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

### విద్యార్థులతో తెలంగాణ మంత్రుల

# సహపంక్తి భోజనం



హైదరాబాద్: కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రులు జోగు రామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. గ్రామాల నుంచి వచ్చే నిరుపేద విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించాలనే ఉద్దేశంతో.. సహచర మంత్రులు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కేజీ టు పీజీలో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా 544 గురుకుల పాఠశాలలు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నామని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

# సొంతింటికల నెరవేర్చాలన్నదే హాసినీ లక్ష్యం

### 3వ వార్షికోత్సవ సభలో సంస్థ ఎండీ వర్మరాజు



విశాఖపట్నంః అన్ని తరగతుల వారికి సొంతింటికల నెరవేర్చాలన్నదే హాసినీ ఎస్టేట్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ లక్ష్యమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.వి. వర్మరాజు అన్నారు. శనివారం సీతమ్మధారలోని కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో హాసినీ ఎస్టేట్స్ మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ వర్మరాజు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు సకల సౌకర్యాలు కలిగించే విధంగా తమ సంస్థ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. హాసినీ 3వ వార్షికోత్సవం సందర్భంగా గ్లోరియస్ గార్డెన్ మొదటి ఫేజ్ పూర్తి చేశామని, మూడవ వెంచర్‌ను త్వరలో ప్రారంభిస్తామని అందులో ఫ్లాట్స్ కొనుగోలు చేసిన వారికి 30 గ్రాముల బంగారం బహుమతిగా ఇవ్వబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాసినీ ఎస్టేట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.వి. రమణారావు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డిఎస్ఎస్‌వి వర్మ, ఎఎస్ఆర్ లైన్స్ క్లబ్ కోశాధికారి రాజేటి బసవ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

### 'మేము రాగానే 18 శాతం సింగిల్ శ్లాబ్' .. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. వస్తుసేవల పన్ను (జీఎస్టీ) ఫ్లాట్ రేటు 18 శాతానికి బీజేపీ తీసుకురాకుంటే తాము 2019లో ఆ పని చేస్తామని అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో రాహుల్ పాల్గొన్నారు. 200కు పైగా వస్తువులపై జీఎస్టీ రేటు 28 నుంచి 18 శాతానికి తగ్గిస్తూ కేంద్రం శుక్రవారం తీసుకున్న నిర్ణయం అసంతృప్తి కలిగించిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఇండియాకు ఐదు వేర్వేరు పన్ను స్లాబ్‌లు అవసరం లేదన్నారు. మొత్తం జీఎస్టీ ప్రక్షాళన జరగాలని ఆయన సూచించారు. 'మేమేమాత్రం సంతృప్తిగా లేము. 'గబ్బర్ సింగ్ టాక్స్'ను రద్దు చేయాలి. కేవలం ఒకే ఒక 18 శాతం పన్ను శ్లాబ్ రావాలి. ఆ పని బీజేపీ చేయకపోతే 2019లో మేమే చేస్తాం' అని రాహుల్ అన్నారు. పన్ను రేట్లు తగ్గించేలా ప్రజలంతా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాహుల్ పిలుపునిచ్చారు.

### 150వ గాంధీ జయంతి ఉత్సవాలకు

# ఓడీఎఫ్‌గా భారత్

- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి విధిగా భావించాలి
- విజయవంతంగా రెండు రోజుల కలక్టర్ల కాన్‌క్లేవ్
- కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య శాఖా సెక్రటరీ పరమేశ్వరన్ అయ్యర్




విశాఖపట్నంః మహాత్మా గాంధీ పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చారని, ఆయన నుండి స్ఫూర్తిని పొందిన మన ప్రధాని మోదీ స్వచ్ఛభారత్‌ను చేపట్టారని కేంద్ర తాగు నీరు, పారిశుద్ధ్య శాఖా సెక్రటరీ పరమేశ్వరన్ అయ్యర్ తెలిపారు. స్థానిక హోటల్ నందు స్వచ్ఛ భారత్‌పై నిర్వహించిన స్వచ్ఛ భారత్ టార్చ్ బేరర్స్ కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమానికి శనివారం పరమేశ్వరన్ అయ్యర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంత ముఖ్యమో వాటిని ప్రతీ ఒక్కరూ వినియోగించేలా చూడడం అంతకన్నా ముఖ్యమని అన్నారు. మూడవ పక్షం తప్పనిసరిగా టాయిలెట్లను తనిఖీ చేయాలని, అప్పుడే ఓడీఎఫ్‌గా ప్రకటించాలని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన వెరిఫికేషన్‌లో 50 శాతం మరుగుదొడ్లను పరిశీలించడం జరిగిందని, మిగిలినవి పరిశీలించవలసి ఉందని అన్నారు. స్వచ్ఛ భారత్‌పై గ్రామాలలో విస్తృత ప్రచారం గావించాలని అన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విధంగా వారిని చైతన్య పరచాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మగౌరవం పేరుతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు.

పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ నిల్వవుండే నీటి వలన ఎక్కువగా వ్యాధులు సంభవిస్తుంటాయని ఇంకుడు గుంతలు తవ్వి వాటిని నివారించవచ్చునని అన్నారు. ఘనవ్యర్థాల నిర్వహణ, భూగర్భ డ్రైనేజీల ద్వారా వ్యాధుల నివారణ సులభతరమౌతుందన్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలోనూ, ప్రభుత్వ పాఠశాలలలోనూ టాయిలెట్లు వుండేలా చర్యలు చేపట్టాలన్నారు.

స్వచ్ఛ భారత్ ఎం.డి. మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జియో ట్యాగింగ్, ఆధార్ అనుసంధానం, తదితర సూచీలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య శాఖా జాయింట్ సెక్రటరీ రాధ, 16 రాష్ట్రాలకు చెందిన 70 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికుల భద్రతకూ ఐఓటి పరిజ్ఞానం ఉపయోగకరం

### గీతం జిఎస్ఐబి సదస్సులో నిపుణుల వెల్లడి




సాగర్‌నగర్ : రైల్వే ప్రయాణికుల భద్రతకు, జాతీయ రహదారులపై భారీ వాహనాల సురక్షిత సరకుల రవాణాకు, ఆకర్షణీయ నగరాలలో ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానం ఉపయోగకరంగా నిలుస్తుందని గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ఆధ్వర్యంలో జరుగుతున్న సదస్సులో శనివారం నిపుణులు వెల్లడిం చారు. జిఎస్ఐబి జాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవాళికి మేలు చేయడానికి, వ్యాపారాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.

ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ డి.రామకృష్ణ, టాటా కమ్యూనికేషన్స్ వైస్ ప్రెసిడెంట్ కె.చంద్రమోహన్, ఐబిఎమ్ వాట్సన్ లిమిటెడ్ ప్రోగ్రామ్ డైరక్టర్ షఫాలి బన్సాల్, టెక్ మహీంద్రా ఐఓటి బృందం అధిపతి సూర్యలంక, ఐటి పేటెంట్స్ గ్లోబల్ కన్సల్టెంట్స్ పవన్ దుగ్గల్, స్మార్ట్ సిటి సొల్యూషన్స్ ఉపాధ్యక్షుడు జి.వెంకట్, అమ్జుర్ టెక్నాలజీస్ అధిపతి శంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సదస్సు కార్యదర్శి డాక్టర్ ఎ.వి.రావు ప్రధాన ఉద్దేశ్యాన్ని వివరించారు. వివిధ రంగాలలో ఐఓటి పరిజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నది నిపుణులు వివరించారు. భవిష్యత్తులో ఐఓటి ఆధారంగా రానున్న మార్పులను తెలియజేశారు.






VIJAYABHANU - Hyderabad
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com